విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

మంగళవారం 11 నవంబరు 2025 8 పేజీలు

'మొంథా'తో తీవ్రనష్టం

- జిల్లాలో పంటనష్టాన్ని పరిశీలించిన కేంద్రబృందం
- 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు
- 228 సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి 23,744 మంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు
- కేంద్ర బృందానికి వివరించిన కృష్ణా కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర-గన్నవరం : జిల్లాలో మొంథా తుఫాను ప్రభావంతో జరిగిన నష్టాలను కేంద్ర బృందానికి సమగ్రంగా వివరించామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం గన్నవరం ఎంపీడీవో కార్యాలయంలో మొంథా తుఫాను నష్టాలపై సమాచార పౌర సంబంధాలశాఖ ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను అంతర మంత్రిత్వ కేంద్ర బృందం (ఐయంసిటీ) పరిశీలించింది. కేంద్ర వ్యవసాయ రైతుల సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ కే. పొన్నుస్వామి నేతృత్వంలో కేంద్ర బృందం జిల్లాలో పర్యటించింది. జిల్లాలో మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పంటలు, ఉద్యాన తోటలు, ఇల్లు, పడవలు, చేపలు పట్టు వలలు, రహదారులు, విద్యుత్ స్తంభాలు, పశువుల పాకలు, చనిపోయిన గొర్రెలు మేకలు తదితర పశువులు, మునిసిపల్ పంచాయతీరాజ్ శాఖలకు జరిగిన నష్టాలు, ప్రజల సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన సహాయక శిబిరాలు, నిత్యావసర సరుకుల పంపిణీ తదితర అంశాలపై సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను కేంద్ర బృందం పరిశీలించింది. కేంద్ర బృందంలో సభ్యులుగా హైదరాబాద్ సెంట్రల్ వాటర్ కమిషన్ జలవనరుల మంత్రిత్వ శాఖ సంచాలకులు శ్రీనివాసు బైరి, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ ఉపసంచాలకులు ఆర్తి సింగ్, గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకులు మనోజ్‌కుమార్ మీనా ఉన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నష్టం వివరాలను కేంద్ర బృందానికి వివరించారు. ఛాయాచిత్ర ప్రదర్శనను చూపిస్తూ జిల్లా కలెక్టర్ మొంథా తుఫానుతో జిల్లాలో గాలులు గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో వీచాయన్నారు. జిల్లా మొత్తం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. జిల్లాలో సురక్షిత ప్రాంతాల్లో 228 సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి 23,744 మంది ప్రజలను తరలించామన్నారు.

కలెక్టర్ డీకే బాలాజీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మొన్న జిల్లాలో సంభవించిన మొంథా తుఫానుతో ఏమేమి నష్టం జరిగిందో క్షేత్రస్థాయిలో పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చే దిశగా అంతర మంత్రిత్వ కేంద్ర బృందం (ఐఎంసిటి) జిల్లాలో పర్యటించిందన్నారు. జిల్లాలో ప్రధాన పంట వరి పంట అని ఆ వరి పంట నష్టం క్షేత్రస్థాయిలో గమనించడానికి -మిగతా 2 లో ...

ఇన్ సర్వీస్ టీచర్లకు

'టెట్' మినహాయించాలి

ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష మినహాయింపు ఇవ్వాలని, దీనిపై ఎస్టీయూ ఇప్పటికే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేశారని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కూడా రివ్యూ వేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్ కోరారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియు) ఎన్.టి.ఆర్ జిల్లా 79వ కౌన్సిల్ సమావేశాలు జగ్గయ్యపేట, ఉక్కు కళావేదికలో జిల్లా అధ్యక్షులు వేముల భిక్షమయ్య అధ్యక్షతన జరిగాయి. ఈ కౌన్సిల్ సమావేశాలలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ బదిలీ అయినప్పటికీ ఇంకను రిలీవ్ కాని ఉపాధ్యాయుల స్థానంలో అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను గాని లేదా 1998 క్వాలిఫైడ్ టీచర్లు గానీ నియమించి బదిలీ పొందిన ఉపాధ్యాలందరని రిలీవ్ చేయాలని కోరారు. ప్లస్ టు పాఠశాలల్లో ఖాళీలను పదోన్నతుల ద్వారా లేదా అర్హులైన ఉపాధ్యాయులచే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ పోస్టులలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతి ద్వారా నియమించాలని డిమాండ్ చేశారు. ఓపిఎస్ అమలు చేయడంపై ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెంటనే -మిగతా 2 లో ...

'వరికెపూడిసేల' పూర్తి చేయాలి

విశాలాంధ్ర-కారంపూడి: వరికేపుడిసేలా ప్రాజెక్ట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని వరికెపూడిసేలా సాధన సమితి, సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మాచెర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వరికెపూడిసేలా ప్రాజెక్ట్ 70 ఏళ్లుగా ప్రజల కలగా మారిందని, శంకుస్థాపనలు వద్దు నిర్మాణం ముద్దు అనే నినాదంతో ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. పాలకులు మారినా, వెల్దుర్తి మండల ప్రజల గొంతు వినిపించడం లేదన్నారు. త్రాగునీరు, సాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముగ్గురు ముఖ్యమంత్రులు శంకుస్థాపనలు చేసినా, పనులు ఇంకా పూర్తి కాలేదని గుర్తు చేశారు. వెల్దుర్తి మండలంలో 2000 అడుగుల బోర్లు వేసినా -మిగతా 2 లో ...

పల్నాడులో 11 పత్తి కొనుగోలు కేంద్రాలు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పల్నాడు జిల్లాలో ఈ ఏడాది పత్తి కొనుగోలుకు 11 సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. పట్టణంలో అమలింగేశ్వర ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటిగా పిడుగురాళ్ల, బ్రాహ్మణపల్లి, గురజాలలో 3 కేంద్రా లు ప్రారంభమయ్యాయి. మరో 5 రోజుల్లో మిగిలిన సీసీఐ కేంద్రాలన్నీ ప్రారంభమవుతాయన్నారు. ఈ ఏడాది నిబంధనలు మారాయని దానికి అనుగు ణంగా వీఏవోలు, రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని సీఎం యాప్ ద్వారా దరఖాస్తు చేసు కున్నాక రైతులకు స్లాట్ బుక్ అయ్యాక రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తరలించుకోవాల న్నారు. దీనికి అనుగుణంగా రైతులు ఆయా గ్రామాల వీఏవో, ఆర్ హెచ్ ద్వారా సమాచారం తెలుసుకోవాలని -మిగతా 2 లో ...

అనధికారిక భవన నిర్మాణాలపై ఉక్కుపాదం

వివరాలు 4 లో ...

చట్టబద్ధ దత్తత ఒక వరం

మార్గదర్శకాలు పాటించడం శ్రేయస్కరం : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలకు అనుగుణంగా ఈ ఏడాది నవంబర్ నెలలో దత్తతకు సంబంధిం చిన అవగాహన కార్యక్రమాలు జరుగుతు న్నాయని.. ప్రభుత్వాల మార్గదర్శకాలను అనుసరించి చట్టబద్ధంగా దత్తత తీసుకోవడం ఒక వరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి శ్రీ పింగళి వెంకయ్య హాల్‌లో దత్తత అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ల మాట్లాడుతూ దత్తతకు సంబంధించి ఎట్టిపరిస్థితుల్లోనూ దళారీలను నమ్మవద్దని. చట్ట పరంగా దత్తత తీసుకోవడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే సమగ్ర బాలల సంరక్షణ పథకం, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖను సంప్రదించవలసినదిగా తెలియజేయుచున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల దత్తత ఇతివృత్తంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీపీవో రాజేశ్వరరావు, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

వించిపేట రైతుబజార్‌ను అందుబాటులోకి తీసుకురావాలి

-3లో...

(మొదటి పేజీ తరువాయి)

'మొంథా'తో తీవ్రనష్టం

వరి పంట పొలాలను కేంద్ర బృందానికి చూపించినట్లు తెలిపారు. రైతులతో కూడా వారు ముఖాముఖి మాట్లాడి వాస్తవ స్థితిగతులను తెలుసుకున్నారన్నారు. అంతేకాకుండా పంట నష్టం వివరాలను తాము కూడా కేంద్ర బృందానికి సమగ్రంగా వివరించామన్నారు. జిల్లాలో ఇతరత్రా దెబ్బతిన్న ఉద్యాన పంటలు, పశువులు, ఇళ్లు, పడవలు, రహదారులు, విద్యుత్ స్తంభాలు తదితర నష్టాలను ఛాయాచిత్ర ప్రదర్శన ద్వారా వివరించామన్నారు. జిల్లాలో నిజంగా మొంథా తుఫానుతో ఎంతవరకు నష్టం జరిగిందో వారికి అవగాహన వచ్చే విధంగా సమగ్రంగా వివరించామన్నారు. ఇన్పుట్ సబ్సిడీని రైతులకు నియమ నిబంధనల ప్రకారం అందజేస్తామన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో తుఫాను నష్టం నేరుగా చూసి అంచనా వేయడానికి కేంద్ర బృందం జిల్లాకు వచ్చిందన్నారు. ఈ పర్యటనలో కేంద్ర బృందం వెంట పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఎండి ప్రత్యేక అధికారి ఢిల్లీరావు, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, గుడివాడ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధిపతి, తుఫాన్ నోడల్ అధికారి పోతురాజు, ఈ ఈ వెంకటరావు, జిల్లా ఉద్యాన అధికారి జె జ్యోతి, డి టి డబ్ల్యు ఓ ఫణి ధూర్జటి, జలవనరుల శాఖ ఎస్ ఈ మోహన్ రావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, శాస్త్రవేత్త సత్యనారాయణ, ఘంటసాల కెవికె సమన్వయకర్త సుధారాణి, గన్నవరం తహసిల్దారు శివయ్య, ఎంపీడీవో స్వర్ణలత తదితర అధికారులు పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ టీచర్లకు 'టెట్' మినహాయించాలి

ప్రకటించాలని, అదేవిధంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులన్ని సరిగా ఉపయోగించుకునే అవకాశం ఉండటం లేదని ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా వీటిని నిర్వహించి పూర్తి స్థాయిలో వైద్యం అందేలా కృషి చేయాలని కోరారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు జీపీఎఫ్ అకౌంట్లు ప్రారంభించాలని అర్బన్ విద్యాశాఖాధికారి పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న మూడు డీఏలను 11వ పీఆర్సీ బకాయిలను 12వ పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు అన్ని రిటైర్మెంట్ బెనిఫిట్లను వెంటనే విడుదల చేయాలని ఉమ్మడి సర్వీస్ రూల్స్ కొరకు కమిటీ వేసి అన్ని పదోన్నతులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు సి. హెచ్.కోటేశ్వరరావు, రాష్ట్ర పరిశీలకులు ఎస్. రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుగ్రహ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ్ కిషోర్,రాష్ట్ర కార్యదర్శి ఎం.బసవయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీహరి, రాష్ట్ర కౌన్సిలర్ టి.వి.ఎల్. నరసింహారావు, జగ్గయ్యపేట మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.రాజేంద్ర, జె.వెంకటేశ్వర్లు, వత్సవాయి అధ్యక్షప్రధానకార్యదర్శులు పి .ఆనంద్, నరేష్, జిల్లా నాయకులు పి.డి.వి.ప్రసాదరావు,జి.రవి, కె.రామాంజనేయులు, బి.శ్రీనివాసరావు, పురుషోత్తం, జిల్లాలోని వివిధ మండలాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు. అనంతరం 2025 - 27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

వరికెపూడిసేల పూర్తి చేయాలి

నీరు పడటం లేదని, వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, మాచెర్ల, కారంపూడి, పుల్లలచెరువు మండలాల ప్రజలకు వరికెపూడిసేలా జీవనాధారమని వివరించారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఈ ప్రాజెక్టుకు పూర్తి స్థాయి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్రహం లింకన్, బత్తుల వీరయ్య, కొక్కెర సురేష్, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి దొంతా అంజి, పొందుగల శ్రీను, చిలుకూరి రవీంద్రారెడ్డి, సూరే హనుమంతరావు (కారంపూడి పట్టణ కార్యదర్శి), ఎం చిన్న కోటి రెడ్డి (సీపీఐ కారంపూడి మండల సహాయ కార్యదర్శి), పొగాల శశి దేవి (సీపీఐ పట్టణ మహిళా కార్యదర్శి), ఏకే నాగమణి (సీపీఐ జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు), గురజాల అప్పారావు, తూము శ్రీనివాస్ ముదిరాజు (కాంగ్రెస్), సీపీఐ సభ్యులు నూనె వెంకటేశ్వరరావు, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఒంటేరు పోలయ్య, చల్లంచర్ల రౌద్రయ్య, మణికంఠ, శెనగపాటి బ్రహ్మాచారి, గాలం శ్రీనివాస్, మణి, తండా సైదాబి, షేక్ మహబూబ్ సుభాని పాల్గొన్నారు.

పల్నాడులో 11 పత్తి కొనుగోలు కేంద్రాలు

తెలిపారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల తుఫాన్ తీవ్రతకు పత్తి పంట దెబ్బతిన్నదని దీనికి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బం దులపై కలెక్టర్తో చర్చించామని సమస్య ప్రభు త్వంకు నివేదించాలని కోరామన్నారు. మద్దతు ధర రూ.8 వేలకు పైగా వస్తుందని రైతులంతా సీసీఐ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఉపేంద్ర కుమార్, ఆర్డీఓ మురళీకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, మండల, పట్టణ తెదేపా అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు, పిల్లి చెన్నారావు, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉన్నం నాగ మల్లికార్జునరావు, పార్టీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు పొందురంగ శ్రీనివాసరావు, రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధా, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కామిశెట్టి రమేష్, తహశీల్దార్ మధుబాబు, మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీనివాసరావు తోపాటు

విద్యుత్ అక్రమార్కులపై రూ 7.20లక్షలు భారీ జరిమానా : పి.రవీంద్రబాబు

విశాలాంధ్ర- విజయవాడ: విద్యుత్ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని విజయవాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. రవీంద్ర బాబు హెచ్చరించారు. మొఘల్ రాజపురం సెక్షన్ పరిధిలో విద్యుత్ చౌర్యం అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 42 బృందాలతో 3561 సర్వీసులు పరిశీలించామని తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడి అదనపు లోడు వినియోగిస్తున్న 133మందిపై కేసు నమోదు చేసి రూ7.20లక్షలు జరిమానా విధించామని వివరించారు. ముఖ్యంగా గృహ విద్యుత్ వినియోగ దారులు వాలంటరీ అడిషనల్ లోడ్ స్కీమ్ 50శాతం తగ్గింపును వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే సర్వీసులను అనుమతించిన కేటగిరి కాకుండా ఇతర కేటగిరి కింద వాడితే కేసులు, జరిమాన తప్పవు అని హెచ్చరించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.నాగేశ్వరావు , ఏఇ కె చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

యువ మేథాకు చుక్కాని ఆర్టీఐహెచ్

విశాలాంధ్ర -విజయవాడ: యువ మేధస్సుకు చుక్కాని రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) అని.. యువ పారిశ్రామికవేత్తలను చేయిపట్టి నడిపించేందుకు, స్టార్టప్లను ప్రోత్సహించేందుకు ఈ హబ్, స్పోక్ ద్వారా సరికొత్త చొరవ చూపడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఆర్టీఐహెచ్ ఇగ్నైట్ సెల్ను ఏర్పాటు చేయగా.. కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఎస్.ఇలక్కియ తదితరులు సందర్శించారు. ఐదు స్టార్టప్ల వ్యాపార నమూనాలను ప్రదర్శించగా.. ఆయా స్టార్టప్ల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణల రాష్ట్రాన్ని వేదికగా తీర్చిదిద్దేందుకు ఏర్పాటుచేసిన ఆర్టీఐహెచ్ హబ్, స్పోక్లు విశేషంగా కృషిచేస్తున్నాయని.. ఇగ్నైట్ సెల్ ద్వారా ఈ హబ్ కార్యకలాపాలు, అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలి

విశాలాంధ్ర-విజయవాడ: వివిధ సమస్యలపై వస్తున్న అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలని, మరింత మెరుగైన, సంతృప్తికరమైన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎస్. ఇలక్కియతో కలసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో విధానపరమైన లోపాలు లేకుండా చూడాలని చెప్పారు. అర్జీల పరిష్కారం సరిగా నిర్వహించని అధికారులపై చర్యలకు వెనుకాడబోనన్నారు. ఫిర్యాదుల ఆడిటింగ్ ను నిక్కచ్చిగా చేయాలని చెప్పారు. కీలక ప్రగతి సూచికల, నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని చెప్పారు.

పిజిఆర్ఎస్కు మొత్తం 155 అర్జీలు

పిజిఆర్ఎస్కు మొత్తం 155 అర్జీలు అందాయి. ఇందులో అత్యధికంగా రెవెన్యూ శాఖ అర్జీలు 51 ఉన్నాయి. పోలీస్ శాఖ కు 23 , పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖకు 20, ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖలకు 8, డిఆర్డిఏకు 6, దేవాదాయ శాఖకు 5, విద్య, గృహ నిర్మాణం, జలవనరులు, సర్వే శాఖలకు 4 చొప్పున, విభిన్న ప్రతిభవంతుల సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు 3 చొప్పున అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలు తిరిగి చెల్లించకపోతే భారీ జరిమానాలు

విశాలాంధ్ర-విజయవాడ: : రుణం తీసుకొని ఆపై దానిని తిరిగి చెల్లించకుండా ఉండవచ్చని చాలా మంది అనుకుంటారు, అలా అనుకుంటే చాలా తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్లో జరిగిన ఓ కేసే ఉదాహరణ. ఆర్థిక సేవల సంస్థ నవీ ఫిన్సర్వ్, తన రుణాన్ని తిరిగి చెల్లించడానికి నిరాకరించిన కస్టమర్పై కోర్టుకు వెళ్లింది. కోర్టు నవీకి అనుకూలంగా తీర్పు చెప్పింది .కస్టమర్ రూ.83,000 జరిమానా చెల్లించాలని లేదా 6 నెలల జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించింది. చెల్లింపులు, పరిష్కార వ్యవస్థల చట్టం 2007లోని సెక్షన్ 25 ప్రకారం మీ బ్యాంక్ ఖాతాలో ఆటో-డెబిట్కు తగినంత బ్యాలెన్స్ లేనప్పుడు ఇది జరుగుతుంది. ఇది చెక్ బౌన్స్ పరిగణించబడుతుంది. భారీ జరిమానాలు, 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుంది. రుణ గ్రహీతలు రుణం సకాలంలో తిరిగి చెల్లించడం ఉత్తమమైనది. విస్మరించడంతో మీరు అనుకున్నదానికంటే చాలా ఎక్కువ ఖర్చు అవుతుంది, మీకు, మీ కుటుంబానికి సంవత్సరాల తరబడి సమస్యలు వస్తాయి.

శ్రీ వల్లూరమ్మ తల్లి శక్తిపీఠంలో రుద్ర హోమం: కాగిత

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వానపాముల గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతి పరమేశ్వర శ్రీ వల్లూరమ్మ తల్లి శక్తిపీఠం ఆవరణలో కార్తీక మాస పర్వదిన సందర్భంగా మహాలింగార్చన పూర్వక లక్ష్మీ గణపతి సహిత రుద్రహోమం ఆ పీఠాధిపతి బ్రహ్మశ్రీ రాయప్రోలు రామకృష్ణ (రామయ్య), వెంకన్న, సంతోష్, సాయి,అనే పూజారులు ప్రత్యేక పూజలతో రుద్రహోమం పీఠం ట్రస్ట్ అధ్యక్షులు కే అనురాధ, సెక్రెటరీ కె వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పెదపారుపూడి సాగునీటి సంఘం అధ్యక్షులు కాగిత లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు.

కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర నందిగామ:- కూడలిలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానానికి నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరింది నూతన చైర్మన్ గా గింజుపల్లి శ్రీనివాసరావు ధర్మకర్తలుగా 8 మంది తో ఆలయ ఈఓ ప్రమాణస్వీకారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం,జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ (తాతయ్య)రాజగోపాల్ పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కొరకు నూతన పాలకవర్గం కృషి చేయాలని కోరారు ఆలయ మర్యాద ఆచార వ్యవహార సాంస్కృతిక సాంప్రదాయాలను గౌరవిస్తూ స్వామివారి మహిమను అన్ని వైపులా వ్యాప్తి చెందేలా చూడాలని ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు నూతన పాలకూరకంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ పెద్దల సహకారంతో భక్తుల మనోభావాల మేరకు దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

రెండు ఇళ్లలో చోరీ !

40 గ్రాముల బంగారం. రూ.20వేల నగదు అపహరణ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): రెండు వేర్వేరు ఇళ్లలో గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడిన ఘటన సోమవారం విజయవాడ నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. న్యూ రాజీవ్నగర్కు చెందిన వ్యక్తి ఈనెల 8వతేదీన కుటుంబ సభ్యులతో కలిసి కాకినాడ జిల్లాలోని అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానానికి వెళ్లారు. దర్శనం అనంతరం తెల్లవారుజామున తిరిగి ఇంటికి వచ్చారు. ఇంటికి వేసిన తాళం పగలకొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా, బీరువాలో ఉండాల్సిన 15గ్రాముల బంగారం అభరణాలు, రూ.10 నగదును గుర్తు తెలియని దండగులు అపహరించారు. అలాగే అదే ప్రాంతానికి చెందిన నాగరాజు కూడా తన కుటుంబ సభ్యులతో కలిసి అన్నవరం వెళ్లారు. తిరిగి వచ్చే సరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. బీరువాలో ఉండాల్సిన 20గ్రాముల బంగారం, రూ.15వేలు నగదు అపహరించారు. ఈమేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పాత కక్షలతో యువకుడి పై దాడి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పాత కక్షలతో ఓ యువకుడిపై దాడి జరిగింది. ఈ ఘటన విజయవాడ అజిత్సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అజిత్సింగ్నగర్ జేఎన్ఎన్యూఆర్యం కాలనీకి చెందిన ఏసుబాబు(32)పై పాత కక్షలతో ముగ్గురు యువకులు దాడికి పాల్పడ్డారు. జేఎన్ఎన్యూఆర్ కాలనీ సమయంలో ముగ్గురు యువకులు కలిసి కట్టర్తో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఏసుబాబుకు రక్తపుగాయాలయ్యాయి. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిశ్రమల్లో చట్టాల వినియోగంపై ఏఎన్ఆర్ కళాశాలలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఎం.బి.ఎ. డిపార్ట్మెంటు ఆధ్వర్యంలో పరిశ్రమలలో చట్టాన్ని నిర్వచించడం, దాని అవసరం మీద అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ టి.రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల సెక్రెటరీ, కరెస్పాండెంట్ కె.ఎస్. అప్పా రావు, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే.ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ పి.జె.ఎస్.కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, ఎం.బి.ఎ. విభాగాధిపతి డాక్టర్. ఎం.బి.సువర్ణల, ఎం.బి.ఎ. అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

చోరీ కేసు ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర-వీరులపాడు : ఈనెల 8వ తేదీ మండలంలోని జయంతి గ్రామంలో జరిగిన దొంగతనం కేసులో వీరులపాడు పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసును రెండు రోజుల వ్యవధిలోనే వీరులపాడు పోలీసులు ఛేదించారు. నిందితురాలు గ్రామానికి చెందిన సయ్యద్ బేగం(38)గా గుర్తించి సోమవారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. అత్యంత వేగంగా స్పందించిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో, నిర్దిష్టమైన సమాచారంతో అదుపులోకి తీసుకొని న్యాయపరమైన ప్రక్రియ కొరకు జ్యుడీషియల్ రిమాండ్కు తరలించారు. అయితే నిందితురాలు తరచూ ఫిర్యాదుదారు ఇంటికి వస్తూ ఉండేదని ఈ క్రమంలోనే బంగారు ఆభరణాలు ఉంచే చోటును క్షుణ్ణంగా పరిశీలించి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. ఈ వేగవంతమైన దర్యాప్తుకు సిపి రాజశేఖర్బాబు, డిసిపి లక్ష్మీనారాయణల నిరంతర పర్యవేక్షణలో కేసును త్వరితగతిన ఛేదించిన నందిగామ రూరల్ సిఐ చౌహాన్, వీరులపాడు ఎస్ఐ అభిమన్యు, ఏఎస్ఐ కిరణ్, కానిస్టేబుల్ శివ ఇతర పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

వించిపేట రైతుబజార్‌ను అందుబాటులోకి తీసుకురావాలి

విశాలాంధ్ర -విజయవాడ: వించిపేట లోని రైతు బజారు అందుబాటులోకి తీసుకొని రావాలని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మిశను ఆయన కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భముగా కోటేశ్వరరరావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే పాతబస్తీ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు సరసమైన ధరలకు తాజా కూరగాయలు అందించేందుకు ఉద్దేశించి 2017 లో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు . నగరపాలక సంస్థ పాలక పక్షం రూ 40 లక్షల అంచనా వ్యయంతో జి౦1 ప్రాతిపదికన వించిపేటలో ఈ- సేవ కేంద్రానికి మొదటి అంతస్థు, గ్రౌండ్ ఫ్లోర్ రైతుబజార్ కి నిర్మాణం నిమిత్తం శంఖుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఆ నిర్మాణం పూర్తై మొదటి అంతస్థు సచివాలయాలకు కేటాయించడం జరిగిందన్నారు . రైతు బజారు ఏర్పాటులో అధికారులలు నిర్లక్ష్యం చూపడంతో నేటికీ షాపులు కేటాయింపులు జరుగక నిర్మాణం నిరుపయోగంగా మారి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. దానిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరితగతిన షాపులు కేటాయించి ప్రారంభానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, డివిజన్ల పార్టీ కార్యదర్శులు మోకా దుర్గారావు, బోర రామకృష్ణ, మురుగేషన్ రాము, పగిడికత్తుల రాము తదితరులు పాల్గొన్నారు.

జూదాలపై పోలీసుల మెరుపుదాడులు

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేట మండలంలో పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న జూదాలపై పోలీసులు మెరుపుదాడులు నిర్వహించారు. మండలకేంద్రమైన విస్సన్నపేటతోపాటు పలు ప్రాంతాల్లో ఈ దాడులు కొనసాగాయి. విస్సన్నపేట శివార్లలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి తొమ్మిదిమంది నిందితులను అరెస్టు చేశామని, వారి వద్ద నుంచి రూ.38,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. మండలంలోని నాయకులగూడెం గ్రామంలో నిర్వహించిన దాడిలో మరో 9 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.8,610 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జి.రామకృష్ణ తెలిపారు.

అందెశ్రీ కి నివాళి

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రజాకవి,రచయిత,మానవతావాది,అనేక పురస్కారాల గ్రహీత అందెశ్రీ గారికి చల్లపల్లి లో కొవ్వొత్తులతో నీరాజనాలు అర్పించిన పలు ప్రజాసంఘాల నేతలు. అడ్డాడ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో మాజీ విశ్రాంత ఉద్యోగి ఉప్పల సాంబశివరావు, దిరిసం వెంకట్రావు,వి ఆర్ వో నాగమల్లేశ్వరావు,పెనుమత్స రాజారత్నం,ఇసాక్,ఆల్లమూడి ఆదిశేషు,కోలుసు గంగాధర్,మట్టా జేమ్స్,సిద్ధాబత్తుల వాసు,మల్లుపెద్ది రాజా మరియు విశ్రాంత ఈ వో ఆర్ డి దాసి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

సాహితీ లోకానికి తీరని లోటు

-ప్రజానాట్య మండలి సంతాపం

విశాలాంధ్ర -విజయవాడ: మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు అంటూ ప్రజల గుండెలలో దాగిన మానవత్వాన్ని తట్టి లేపిన ప్రజా కవి అందె శ్రీ గా ప్రజలకు సుపరిచతమైన అందె ఎల్లయ్య (64) మరణం ప్రజా సాహితీ రంగానికి తీరని లోటు అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి విజయవాడ నగర సమితి నిర్మాణ బాద్యులు లంక దుర్గారావు సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. వరంగల్ జిల్లా మారుమూల గ్రామంలో జన్మించిన అందెశ్రీ ప్రజా కవిగా, ప్రకృతి కవిగా సాహితి రంగానికే కాకుండా ప్రజా ఉద్యమాలకు ఊపిర్లు ఊదిన మహా కవి అని, గేదేల కాపరి స్థాయి నుంచి తన సాహితి సంపదతో పద్మశ్రీ వంటి పురష్కారాలు అందుకున్న మేటి కవి అని పేర్కొన్నారు. ప్రజానాట్యమండలి నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ కె నజీర్, దోనేపూడి సూరిబాబు మాట్లాడుతూ అందెశ్రీ నిరక్షరాస్యుడు అయినప్పటికీ తన కవిత్వం ద్వారా డాక్టరేట్ సాధించిన విజ్ఞాన గని, జయ జయహే తెలంగాణ అని తాను రాసిన గీతం నేడు తెలంగాణ రాష్ట్రీయ గీతంగా గుర్తింపు పొందడమే కాకుండా నంది అవార్డు మరియు అనేక సాహితి పురస్కారాలు అందుకున్న ఆయన మరణం వార్త సాహితి ప్రియులను తీవ్రముగా కలచి వేసినదని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రజానాట్య మండలి విజయవాడ నగర సమితి తరపున శర్మ, కెవి భాస్కరరావు,ఎ్రసంగారావు, బాషా, కాళ్ళ చిన్నప్ప తదితరులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

అన్నీ అబ్రాడ్ ఆధ్వర్యంలో మెగా ఈవెంట్

ఉత్సాహంగా పాల్గొన్న విద్యావంతులు



విశాలాంధ్ర-విజయవాడ: సంవత్సరం కాలంగా ఎంతో మంది విద్యార్థులకు అన్నీ ఆబ్రాడ్ సేవలందిస్తుంది. ఇందులో భాగంగా విజయవాడలోని హయత్ ప్యాలెస్ హెూటల్‌లో మెగా ఈవెంట్ ఘనగ నిర్వహించారు. అన్ని అబ్రాడ్ ఫౌండర్ అండ్ సీఈఓ కోవెలమూడి శివ, ఎస్ఎస్ సొల్యూషన్ ఫౌండర్ అండ్ ఎండి సత్య పర్యవేక్షించారు. ఈ ఈవెంట్ లో యూకే యార్క్ సెయింట్ జాన్ యూనివర్సిటీ ఇండియన్ రీజనల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సౌరబ్ సూరి, ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ మేనేజర్ నహుం గోల్డింగ్, సౌత్ ఇండియా రెస్పాంటేటివ్స్ అర్చన, నేహా హాజరయ్యారు. తమ సంస్థ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు వివిధ దేశాల్లో స్థిరపడ్డారని, ముఖ్యంగా సెయింట్ జాన్ యూనివర్సిటీ నందు మన భారతీయ విద్యార్థులు చేరి తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను చేరుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పరిసర ప్రాంత ఇంజనీరింగ్ పూర్తి చేసిన, ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ప్రమాదబీమా రూ.15 లక్షల చెక్కు అందచేత

విశాలాంధ్ర-చల్లపల్లి : భారతప్రభుత్వ తపాలాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మచిలీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన రైతు నిడమానూరి గోపీకృష్ణ పోస్టాఫీసులో రూ.799 చెల్లించి రూ.15 లక్షల ప్రమాదభీమా తీసుకున్నారు. జూన్ నెలాఖరున వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వెళ్లగా పాముకాటుకు గురై చనిపోయాడు. దీంతో పాలసీ క్లెయిమ్ అమౌంట్ రూ.15 లక్షలు మృతుని భార్య శివకుమారికి సోమవారం అందచేశారు. మచిలీపట్నం పోస్టల్ సూపరింటెం డెంట్ బి.శ్రీనివాసరావు మంగళాపురం వచ్చి బాధిత కుటుంబానికి చెక్కు అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రమాదభీమా పథకం బాధిత కుటుంబానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందనీ, భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ, ఆపద సమయాల్లో కుటుబాలకు రక్షణగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఏఎసిపి టి.నాగరాజు, ఐపిపిబి సీనియర్ మేనేజర్ కెవి. అనుదీప్, మేనేజర్ ఎల్.సాయితేజ, పోస్టుమాస్టర్లు అనిల్, చంద్ర పద్మ, గోవర్ధనరావు, డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్కుమార్, చంద్ర పిచ్చియ్య, పరుచూరి కమలాకరరావు, చం ద్ర గురుప్రసాద్, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర నందిగామ:- కూడలిలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానానికి నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరింది నూతన చైర్మన్ గా గింజుపల్లి శ్రీనివాసరావు ధర్మకర్తలుగా 8 మంది తో ఆలయ ఈఓ ప్రమాణస్వీకారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం,జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ (తాతయ్య)రాజగోపాల్ పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కొరకు నూతన పాలకవర్గం కృషి చేయాలని కోరారు ఆలయ మర్యాద ఆచార వ్యవహార సాంస్కృతికి సాంప్రదాయాలను గౌరవిస్తూ స్వామివారి మహిమను అన్ని వైపులా వ్యాప్తి చెందేలా చూడాలని ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు నూతన పాలకూరకంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ పెద్దల సహకారంతో భక్తుల మనోభావాల మేరకు దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు కూల్చివేస్తాము : కమిషనర్

విశాలాంధ్ర,ఉయ్యూరు : ఉయ్యూరు పురపాలక సంఘం పరిధిలో 31-8-2025 తరువాత ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏవిధమైన నిర్మాణాలు చేపట్టినా వాటిని కూల్చివేస్తామని పురపాలక సం ఘం కమిషనర్ జె.రామారావు బుధవారం ఓప్రకటనలో తెలిపారు. అనధికార నిర్మాణాలు, డీవియేషన్లతో నిర్మించిన కట్టడాలను ఎటువంటి మందస్తు హెచ్చరికలు లేకుండా కూల్చి వేస్తామని పేర్కొన్నారు.

సమ్మెటివ్-1 పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలలో పది రోజులపాటు జరిగే సమ్మెటివ్-1 పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమైనాయి. మండలంలో తొమ్మిది జిల్లా పరిషత్ పాఠశాలలు, ఒక ఎయిడెడ్ హైస్కూలు(పెద ముత్తేవి), నిడుమోలు, మంత్రి పాలెం లో గల రెండు యూపీ పాఠశాలలు, 46 ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలతోపాటు 12 ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలను మండలంలో 50వేలకు మందికిపైగా పరీక్షలు రాస్తుండగా మండల విద్యాశాఖ అధికారిణి-2 కే శ్రీ లక్ష్మి పలు కేంద్రాలను పరిశీలించినట్లు సమాచారం.

CHANGE OF NAME

I SANKET KUMAR D TALATI S/o Dinesh Kumar J Talati, resident of D.No : 40-17-181, Flat No:5, Siva Sai Sadan Apartment, Brundavan Colony, Vijayawada-520010, NTR District, Andhra Pradesh. I have changed my Son name **Nidhish S TALATI** (Old Name) to **NIDHISH SANKET KUMAR TALATI (New Name)** S/o Sanket Kumar D Talati. Here after my Son name is known as **NIDHISH SANKET KUMAR TALATI (New Name)** S/o Sanket Kumar D Talati. for all future purposes.

IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI

I.A.NO. 1 OF 2025
IN CRL.R.C.NO. 456 OF 2025

BETWEEN:
K S UGANDHAR
... PETITIONER / PETITIONER
AND
1. THE STATE OF ANDHRA PRADESH, Rep. by its Public Prosecutor, High Court of Andhra Pradesh
2. S REDDY BHARGAVI @ K S REDDY BHARGAVI
...RESPONDENTS / RESPONDENTS

To,
R2: S. REDDY BHARGAVI @ K S REDDY BHARGAVI, W/o K S Ugandhar, D/o S Murali Prasad, R/o. Door No.11-161/4, S V Nagar, M R Palli,Tirupati (Urban), Tirupati District, A.P. - 517502.
AND
Door No.11-114A, SV Nagar, M R Palle, Tirupati (Urban), Tirupati District, A.P.- 517502.

WHEREAS the Petitioner above named through his Advocate SRI PHANI BABU YALAMANCHILI presented Criminal Revision Case vide CRL.R.C. No.456 of 2025 under Sections 438 & 442 of Bharatiya Nagarik Suraksha Sanhita, 2023 before the Hon'ble High Court of Andhra Pradesh, at Amaravati, aggrieved by the Orders dated 01.07.2024 passed by the Hon'ble Judge, Family Court -cum- V Additional District Judge, Tirupatiin F.C.O.P. No.244 of2019, praying the Hon'ble High Court to ALLOW the Criminal Revision Case thereby to set-aside the Orders dated 01.07.2024 passed in F.C.O.P. No.244 of 2019, by dismissing the Petition in F.C.O.P. No. 244 of 2019 and to pass such other and further Order or Orders as the Hon'ble High Court may be deemed fit and properin the circumstances of the case.

WHEREAS along with the said CRL.R.C.No. 456 of 2025, the Petitioner preferred Criminal Revision Case Miscellaneous Petition vide I.A.No.1 of 2025 in CRL.R.C.No.456 of 2025 under Section 5 of Limitation Act, 1963 praying the Hon'ble High Court in thecircumstances stated in the Affidavit filed in support thereof to condone the delay of 172 days inpreferring CRL.R.C.No.456 of 2025, and to passsuch other or furtherOrder or Orders as may deem fitand proper by the Hon'ble High Court in the circumstances ofthe case.

AND WHEREAS the Hon'ble High Court on 24.10.2025, on adjudicating I.A.No.1 of 2025 in CRL.R.C.No.456 of 2025, directed publication of Notice in Daily Newspaper against Respondent No.2 herein, and posted the matter to after 4 (four) Weeks. As such make it convenient to appear before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravati either inperson or through your Counsel.

By Orders dated 24.10.2025 passed by the Hon'ble High Court of Andhra Pradesh, at Amaravati in I.A.No.1 of 2025 in CRL.R.C. No.456 of 2025.

Through,
Phani Babu Yalamanchili,
B.Tech., M.S., LL.B.,
ADVOCATE
Door No. 30-22-80, Flat No. B-104,
KP Towers, Kollipara Sreeramulu Street,
Seetharamapuram, Vijayawada - 520002.
Mobile No. +91 8499008888

అనధికారిక భవన నిర్మాణాలపై ఉక్కుపాదం

వీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని అనధికార భవన నిర్మాణాలపై ఉక్కుపాదం మోపనున్నట్లు నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్ తెలిపారు. రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి ఆదేశాల మేరకు సోమవారం నగరంలోని పలు ప్రాంతాల్లో గుర్తించిన అనధికారిక భవన నిర్మాణాలను తొలిగించినట్లు తెలిపారు. విద్యాధరపురంలోని మొగల్రాజపురం వద్ద అనధికార కట్టడాలను విజయవాడ నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్న అనధికార కట్టడాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ప్లాన్ లేకుండా కట్టిన కట్టడాలను సిబ్బంది తొలగిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా విద్యాధరపురంలోని పెంట్ హౌస్, 45వ వార్డులోని రోటరీ నగర్ రోడ్, కరెంట్ ఆఫీస్ రోడ్ కబేళ వద్ద మరో నిర్మాణాన్ని, మొగల్రాజపురం నిమ్మగడ్డ సోమశేఖర వారి వీధిలోని రేకుల షెడ్డును తొలగించినట్లు తెలిపారు. నిర్మాణాలు అనుమతితో చేపట్టాలని, లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించండి

వీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కమిషనర్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించిన కమిషనర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో ప్రతి అధికారి పరిశీలించాలని, అర్జీదారులకు వారి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందిస్తామన్న భరోసాని ఇవ్వడమే కాకుండా సత్వరమే అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 19 ఫిర్యాదులు అందినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఏ.రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, ఇంచార్జి చీఫ్ ఇంజనీర్ పి సత్యకుమారి, ఇంచార్జ్ పర్యవేక్షణ ఇంజనీర్ శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్, హార్టికల్చర్ డీడీ చంద్రశేఖర్, డిఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ బదిలీ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ డిఎస్‌విఎస్ మూర్తి పదోన్నతి పొంది జమ్మూ & కాశ్మీర్ సర్కిల్ సిపిఎమ్‌జి గా పదోన్నతి పై నియమితులు కావటంతో సోమవారం వారి కార్యాలయంలో రిలీవ్ అయ్యారు. విజయవాడ పోస్టల్ రీజియన్‌లో పనిచేస్తున్న అధికారులు మాట్లాడుతూ పోస్ట్ మాస్టర్ జనరల్‌గా మూర్తి ఆగస్టు 2022 నుండి నేటి వరకు పిఎమ్‌జి విజయవాడ రీజియన్‌గా పని చేసిన కాలం లో వివిధ కేటగిరీలలో విజయవాడ రీజియన్ సాధించిన విజయాలను, వారి అసాధారణ నాయకత్వం, అమూల్యమైన సహకారాన్ని శ్లాఘించారు.

సహకార సంఘాల పాత్ర కీలకం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కంచికచర్ల : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో సహకార సంఘాల పాత్ర కీలకమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. కంచికచర్ల మండలం వేములపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా ముక్కపాటి నరసింహారావు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయరంగ బలోపేతంలో సహకార సంఘాల పాత్ర ఎంతో ఉందన్నారు. రైతులకు అందుబాటులో ఉండేవిధంగా సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు నూతన చైర్మన్ నరసింహారావు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకు తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వేములపల్లి పిఎసిఎస్ నూతన కార్యాలయ భవనాన్ని, స్ట్రాంగ్ రూమును, గోడౌన్ ను రఘురాం తో కలిసి సౌమ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, రైతు నాయకులు, స్థానిక రైతులు, సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పంట నష్టానికి పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర- గన్నవరం : మొంథా తుపాన్‌తో ఉంగుటూరు మండలంలోని వరి పంటకు సంభవించిన నష్టాన్ని అంచనా వేసి, రైతులకు నష్టపరిహారం అందించాలని, నష్టం అంచనా లో, చెల్లించే దానిలో నిబంధనలు సడలించాలి అని రైతు, కౌలు రైతు సంఘాలు గన్నవరం ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఫోటో గ్యాలరీ పరిశీలన కోసం వచ్చిన సెంటర్ టీమ్ బృందానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లక్ష్మణ స్వామి మాట్లాడుతూ మండల పరిధిలో 26 వేల ఎకరాలలో వరి పంట సాగులో ఉందని, తుపాను సమయంలో పంట వివిధ దశల్లో ఉండటంతో, పొట్ట దశలో కొంత, సుంకు తాగే దశలో కొంత, కంకి దశలో కొంత ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అజ్మీర వెంకటేశ్వరరావు, మాగంటి సాంబశివరావు, భీమవరపు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీ బ్రౌన్ 227వ జయంతి

విశాలాంధ్ర నందిగామ:- అంతరించిపోతున్న తెలుగు భాషకు సరికొత్త నిఘంటువు అందించి శబ్ద రత్నాకరము అనే పేరుతో నిఘంటువును రూపొందించి ప్రత్యేక ఖ్యాతిని చాటుకున్న సిపి బ్రౌన్ 227వ జయంతిని శాఖా గ్రంథాలయం నందు సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రంథాల అధికారి అల్లూరు రామచంద్రుడు సిపి బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపి బ్రౌన్ 10 నవంబర్ 1798లో కలకత్తాలో జన్మించారని అన్నారు. గ్రంథాల అధికారి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రశాంతంగా ఎస్ఎ-1 పరీక్షలు

విశాలాంధ్ర -పమిడిముక్కల: ఈ రోజు నుంచి ప్రారంభమైన సమ్మెటివ్ అసెస్మెంట్ 1పరీక్షలు అన్ని పాఠశాలలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.ఎమ్మార్సీ లో ఒక గంట ముందు ప్రశ్నాపత్రాలు ఉపాధ్యాయులకు అందచేశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

మున్సిపల్ కౌన్సిల్‌లో టెండర్లపై ఆగ్రహం

టేబుల్ పైకి వచ్చిన అజెండాలో పొందుపరిచిన 55 అంశాలు.

టిడిపి కౌన్సిలర్ కుమారునికే టెండర్లు ఎలా ఇస్తారని ప్రశ్నించిన వైసిపి కౌన్సిలర్లు.

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కె.నిర్మల అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం సోమవారం నిర్వహించగా సమావేశం రచ్చరచ్చగా మారింది. టీడీపీ కౌన్సిలర్ శేఖర్‌బాబు కుమారుడి పేరుతో టెండర్లు పిలవడం పై వైసీపీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది చట్టవిరుద్ధమని మండిపడుతూ, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ చైర్‌పర్సన్‌కు నోటీసులు జారీ చేశారు.వైసీపీ కౌన్సిలర్లు 20 వార్డులకు నిధులు సమానంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒకే వర్గానికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని ఖండించారు. దీంతో సమావేశం కొంతసేపు ఉద్రిక్తంగా మారింది. అధికారుల జోక్యంతో పరిస్థితి చల్లబడినప్పటికీ, వైసీపీ సభ్యులు టెండర్ల రద్దు,కొత్త ప్రక్రియ చేపట్టాలని పట్టుబట్టారు. ఇక చైర్‌పర్సన్ మాత్రం టెండర్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా సాగిందని,ఎటువంటి అక్రమం జరగలేదని స్పష్టం చేశారు. అజెండాలో 21అంశం నుండి 55 అంశాల వరకు 14వ వార్డు కౌన్సిలర్ పసుపులేటి శేఖర్ బాబు కుమారుడి పేరు మీద టెండర్లు పిలవడం మున్సిపల్ చట్ట విరుద్ధమన్న వైసిపి కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మొవ్వ మండలంలో ప్రారంభమైన కూలీలతో వరి కోతలు

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి లోవరి కోతలు సోమవారం నుంచి ప్రారంభమైనాయి. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉండడంతో ఇప్పుడిప్పుడే ఎం.టి.యు. 1061,ఎం.టి.యు.1318 తదితర రకాలను సాగుచేసిన రైతులు సాంప్రదాయకోతలను ప్రారంభించారు. గత నెలలో సంభవించిన మొంథా తుఫానుకు వేసిన గాలులతో వారి ఈని తయారైన పొలాలుచాపచుట్టలా పడిపోయిన పొలాలను ఈ ఏడాది తొలిసారిగా కోయడానికి శ్రీకారం చుట్టారు. కూచిపూడి కి చెందిన జంధ్యాల పాండురంగ శర్మ బొక్కావారిడొంకలో జరగనున్న కాలనీ వద్ద గల పొలాన్ని కోయించారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీకవన మహోత్సవం

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వ్రత మహోత్సవంలో పాల్గొన్న వారికి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహిళా విభాగం సహాయ కార్యదర్శి బొడ్డు. సునీత,ఇండియన్ వైశ్య ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొడ్డు మురళీకృష్ణ, ఇండియన్ వైశ్య ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొల్ల. దీప్తిలు ఆర్యవైశ్యులకు కండువా, జాకెట్ ముక్క, పసుపు, కుంకు మ అందజేశారు. వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాళ్ళ. చిన్నసత్యం బాబు, మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, పట్టణ శాఖ అధ్యక్షులు కోడుమూరు .సూర్యప్రకాష్ ,(బుజ్జి) పలువురు ఆర్యవైశ్య, ప్రముఖులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రారంభం

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వమండలం భట్లపెనుమర్రులో ధాన్యం కొనుగోలు ప్రారంభమైనాయి. రైతు సేవా కేంద్రం ఇన్చార్జిగా కొనసాగుతున్న ఏ ఈ ఓ ఎం.జి. అంజలి పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు కేంద్రం టెక్నికల్ అసిస్టెంట్ జన్ను రాజేష్ ధాన్యం శాంపిల్స్ తీసుకొని కొనుగోలు చేసి మిల్లులకు తోలుతున్నారు. భట్లపెనుమర్రు కొనుగోలు కేంద్రం నుంచి 80 మెట్రిక్ టన్నులు మిల్లులకు పంపినట్లు వివరించాడు.

దుర్గా నాగేశ్వరస్వామికి ఎమ్మెల్యే మండలి పూజలు

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వీవీపీఎస్ ఆంజనేయులు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ శ్రీ దుర్గా నాగేశ్వరస్వామి దేవస్థానం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వర ప్రసాదరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దకళ్లేపల్లి అధ్యక్షులు గొర్రెపాటి రమేష్ చంద్రబాబు, దేవస్థాన వేద పండితులు క్లబ్ ప్రతినిధులు వారికి స్వాగతం పలికారు. పెద్దకళ్లేపల్లిలో స్వామి వారి కి కార్తీక మాసం సందర్భంగా దేవస్థానం వారు లక్ష బిల్వార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

విశాలాంధ్ర-తిరువూరు: వైయస్సార్ పార్టీ అధ్వర్యంలో ఈ. నెల 12వ తేదీ చేపట్టిన నిరసన ప్రదర్శనకు సంభందించిన వాల్ పోస్టర్ వైసిపి ఇంఛార్జ్ నల్లగట్ల స్వామి దాస్ సోమవారం వైసిపి పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ నల్లగట్ల సుధారాణి,మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌లు, మున్సిపల్ కౌన్సిలర్‌లు రాష్ట్ర, జిల్లా వైసిపి ముఖ్య నాయకులు, మండల, పట్టణ, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ పిఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జెడ్పీ స్కూల్‌లో సోమవారంజె వివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు రచించిన ఎన్.ఎం.ఎం. ఎస్(జాతీయ మెరిట్ స్కాలర్షిప్) పుస్తకాలను 8వతరగతివిద్యార్థులకు అందజేశారు. ఆ పాఠశాలలో నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు రాయటానికి అప్లై చేసుకున్న 24 మంది విద్యార్థులకు మొవ్వ మండల యూటీఎఫ్ శాఖ ఉచితంగా అందించిన స్టడీమెటీరియల్. నుపాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మగడ్డఉమాశ్రీ, సీనియర్ ఉపాధ్యాయులు సూర్యదేవర శ్రీదేవ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల యుటిఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రవీంద్ర, రత్నగిరి రావు, మండల కోశాదికారి శివనాగరాజు, మండల కార్యదర్శి నాగశ్రీనివాస్, లంకేశ్వరరావు మంత్రిపాలెం మండల పరిషత్ యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు పాల్గొన్నారు.

రూ.66.38 కోట్ల పనులకు ఆమోదం : మేయర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరంలో సుమారు 66.38 కోట్ల రూపాయలతో పలు డివిజన్లలో అభివృద్ధి పనులను నిర్వహించుటకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం అధ్యక్షులు, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం స్థాయి సంఘం అధ్యక్షుల వారి ఛాంబర్ (మేయర్ ఛాంబర్) లో నగర కమీషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నగర పాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. సమావేశంలో నగరంలోని ఆయా డివిజన్లకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, నగర పాలక సంస్థ అధికారులు ప్రతిపాదించిన 173 అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను స్థాయి సంఘ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులతో విపులంగా చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో కుల మత పార్టీలకతీతంగా ప్రధానంగా మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నగరంలోని పలు డివిజన్లలో రోడ్లు, డ్రైన్లు, త్రాగు నీటి పైపు లైన్లు, గ్రీనరి అభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు, కార్పొరేటర్లు ప్రతి పాదించిన పలు అభివృద్ధి పనుల పై చర్చించి ఆమోదించామన్నారు. సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, కొమ్మినేని కోటేశ్వర రావు, దాసరి లక్ష్మి దుర్గ, ముప్పవరపు భారతి, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఏపీఎన్జీజీఓ ఎన్నికలు



విశాలాంధ్ర-తెనాలి : ఏపీఎన్జీజీఓ అసోసియేషన్ తెనాలి తాలూకా యూనిట్ ఎన్నికల నోటిఫికేషన్ ఎన్నికల అధికారి కె.ఎన్.సుకుమార్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ మొత్తం 16 కార్యవర్గ పోస్టులకు నోటిఫికేషన్ కార్యా లయం నోటీసు బోర్డు నందు పబ్లిష్ చేశామని చెప్పారు. తెనాలి తాలూకా పరిధి ఉద్యోగులు అందరూ పూర్తి సమాచారం కొరకు నోటిఫికేషన్ షెడ్యూలు కాపీ పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో ఉప ఎన్నికల అధికారి కె.విజయబాబు, ఎన్నికల పరిశీలకుడు ఎల్. శ్రీధర్‌రెడ్డి, ఎపిఎన్జిజిఓ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన జీఎస్టీ విధానం గందరగోళం: సుభాని

విశాలాంధ్ర-దుగ్గిరాల: ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు ధరలపై తీసుకున్న నిర్ణయం ప్రజలకు మేలుకలిగించే చర్య అయినా ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంలో సఫలీకృతం కాలేదని వైసీపీ మైనార్టీ విభాగం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. సోమవారం దుగ్గిరాలలో ఆయన మాట్లాడుతూ కేంద్రం జీఎస్టీ 2.0 కింద సవరించిన ధరలు ప్రకటించినా అవి అమలులోకి రావడంలేదన్నారు. ముఖ్యమైన ప్రాణాధారమైన ఔషధాలపై సైతం జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ మెడికల్ షాపులు, ఆసుపత్రుల ఫార్మసీల్లో ఇప్పటికీ పాత ధరలకే అమ్మకాలు సాగిస్తున్నాయని, ధరలు 6.5 శాతం వరకు తగ్గించాలని ఆదేశాలున్నా, జిల్లా వ్యాప్తంగా జీఎస్టీ తగ్గించి నిజాయితీగా అమ్మకాలు చేస్తున్న షాపు లను వేళ్లమీద లెక్కించవచ్చున్నారు. చాలా మంది వ్యాపారులు ఇప్పటికీ పాత రేట్లకే విక్రయిస్తున్నారని, ఇది వినియోగదారులపై భారం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జీఎస్టీ ధరలపై ప్రశ్నించిన వినియోగదారులకు నామమాత్రం కంటితుడుపుగా ధరలు తగ్గించి ఇస్తున్నారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకుని ప్రతి షాపు వద్ద జీఎస్టీ తగ్గింపు ధరల వివరాలతో ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో ఇంకా చాలామందికి జీఎస్టీపై అవగాహన లేదని, గ్రామ సభలద్వారా ప్రజలకు జీఎస్టీపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. జీఎస్టీ తగ్గింపు రేట్లను స్పష్టంగా ప్రకటిస్తూ ప్రచారం చేపట్టాలన్నారు. ప్రజల డబ్బుతో తీసుకున్న నిర్ణయాలు ప్రజలకే ఉపయోగపడకపోతే ఆ నిర్ణయానికి అర్థంలేదన్నారు.

తైక్వాండో క్రీడాకారుల విజయం

విశాలాంధ్ర-తెనాలి : 7వ ఆత్మకూరు జిల్లా తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 9వ తేదీన మంగళగిరి సికె బాలుర హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో జరిగినవి. ఈ పోటీలలో తెనాలి చెంచుపేటకు చెందిన నలుగురు క్రీడాకారులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి వివిధ వ్యక్తిగత విభాగాల్లో 4 స్వర్ణపతకాలు సాధించారని అకాడమి తెనాలి యూనియన్ తైక్వాండో అకాడమి డైరెక్టర్ బట్టు నాగరాజు తెలిపారు. ఈ పోటీలలో గుంటూరు జిల్లా నుంచి 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారని చెప్పారు. ఎ.చరణ్‌తేజ్, టి.యశ్వంత్ కృష్ణకుమార్, కె.రుషిల్, టి.రుషిక్ సాయిలు స్వర్ణపతకాలు సాధించడమే కాకుండా రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని వారిని అభినందించారు.

ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పట్టాభిపురంలోని స్వామి థియేటర్ ప్రాంగణంలో నిర్వహించిన అయ్య ప్పస్వామి మహా పడిపూజ మహోత్సవం జనచైతన్య ప్రాపర్టీస్ అధినేత మాదల చైతన్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో అయ్యప్పస్వాములు, భక్తులు హాజరైయ్యారు. గురుస్వాములు రాంబాబు, దేగల విశ్వేశ్వరరావుల ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం, స్వామి వారికి హారతి పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. డప్పు శ్రీను స్వామి ఆధ్వర్యంలో గొప్ప భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప..శరణం శరణం అయ్యప్ప..స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో గుంటూరు నగరం మార్మోగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. స్వామి వారికి 18 పడిమెట్లకు పూజలు చేశారు. అనంతరం విగ్రహానికి పంచామృత అభిషేకం, కుంకుమ, చందన, పసుపు, భస్మాభిషేకాలను చేశారు. మహా మంగళహారతితో పూజ కార్యక్రమాన్ని ముగించారు.

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అంబటి

విశాలాంధ్ర-పెదకాకాని : వైసీపీ గవర్నమెంట్‌లో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయటం సరైన పద్ధతి కాదని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలను అనుసరించి ఈ నెల 12వ తేదీన పొన్నూరులో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైసీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పొన్నూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ అంబటి మురళీకృష్ణ సోమవారం పెదకాకానిలోని పార్టీ కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు ఎం.మల్లికార్జున్‌రెడ్డి, వి.సతీష్ రెడ్డి, బీసీ నాయకులు తాడిపోయిన వేణు, పలువురు ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీఆర్డీసీ డైరెక్టర్‌గా బత్తుల హరిదాసు ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీ ఆర్డీసీ) డైరెక్టర్‌గా నియమితులైన బత్తుల హరిదాసు ప్రమాణ స్వీకారం చేశారు. మంగళగిరి మండలం నిడమర్రు నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్, ఎన్టీఆర్ విగ్రహాలకు హరిదాసు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న ఏపీఆర్డీసీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఏపీఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, వైస్ చైర్మన్ యర్రగుంట్ల భాగ్యారావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారధి, మంగళగిరి పీఏసీఎస్ చైర్మన్ గాదె సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి కిరణ్, కళ్లం రాజశేఖర్‌రెడ్డి, తోట సాంబయ్య, కుర్రా బ్రహ్మం, కర్ర అబ్రహం తదితరులు హరిదాసుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

'అతుల్ జెమినీ ప్లస్' ఆటో ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆటో నగర్‌లోని రామ్‌కార్ ఆటో డీలర్స్‌లో 'అతుల్ జెమినీ ప్లస్' పేరుతో నూతన సీఎన్‌జీ ఆటోను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. ఆటో మెకానికల సమక్షంలో సోమవారం షోరూమ్‌లో అతుల్ సంస్థ నేషనల్ మార్కెటింగ్ సేల్స్ మేనేజర్ రంజన్, అతుల్ సౌత్ ఇండియా జోనల్ మేనేజర్ కెవిఎస్ రామారావు, రామ్‌కార్ మేనేజింగ్ డైరెక్టర్ కెవిఎస్ ప్రకాశరావు 'అతుల్ జెమినీ ప్లస్' ఆటో సోమవారం సాయంత్రం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మొట్ట మొదటిసారిగా గుంటూరు నగరంలోని ఆటో నగర్‌లో జెమినీ ప్లస్ ఆటోను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ ఆటో కేజీ గ్యాస్‌తో 50 కిలో మీటర్లు ప్రయాణిస్తుందని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీతో తక్కువ బరువైన ఇంజన్, అధిక సామర్థ్యం ఈ ఆటో ప్రత్యేకత అని అన్నారు. త్వరలో సీఎన్‌జీ అందుబాటులో ఉన్న పట్టణాల్లో అతుల్ జెమినీ ప్లస్ ఆటోను మరిన్ని అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. రామ్‌కార్ సంస్థ ప్రతినిధి నాగలింగం, అతుల్ ప్రతినిధుల ఇమ్రాన్ భాషా, శ్రీధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తుళ్లూరులో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-తుళ్లూరు : అమరావతి రాజధాని ప్రాంతమైన తుళ్లూరులో వైసీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ అధ్యక్షులు ఆలోకం సురేష్ ఆధ్వర్యంలో ఈ సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగింది. ప్రజా సంక్షేమానికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ సంతకాల కార్యక్రమంలో స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా యువజన విభాగం కార్యదర్శి నెలపాటి నాగేంద్ర, తాటికొండ నియోజకవర్గ డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు కంటే అశోక్, గ్రామ యోజన విభాగ అధ్యక్షులు కంతేటి కిరణ్, అలాగే గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ సంతకాలను అందజేశారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి సంతకాలు సేకరించే కార్యక్రమం ఈ వారమంతా కొనసాగనుందని నిర్వాహకులు తెలిపారు. ప్రజల మద్దతుతో పార్టీ చేపట్టిన ఈ ఉద్యమం విశేష ఆదరణ పొందుతోందని వారు పేర్కొన్నారు.

హిందూ ఫార్మసీలో విద్యార్థులకు తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక హిందూ ఫార్మసి కళాశాలలో నూతనంగా చేరిన బి.ఫార్మసి, ఫార్మా.డి, ఎం.ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతుల ప్రారంభోత్సవం జరిగిందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి నాగభూషణం పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు 1999లో హిందూ కళాశాల ప్రారంభమైందని, దాని అభివృద్ధికి మాజీ చైర్మన్ మాధవపెద్ది రాధాకృష్ణ మూర్తి, కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎం.రాధాకృష్ణ మూర్తిలు చేసిన సేవలను కొనియాడారు. కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావు మాట్లాడుతూ తమ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారు అటానమస్ కాలేజీగా గుర్తించారన్నారు. ఈ సంవత్సరం చేరిన విద్యార్థులు మొదటి బ్యాచ్ గుర్తింపు పొందుతారని పేర్కొన్నారు. కళాశాల గౌరవ చైర్మన్ డాక్టర్ ఎం.రాధాకృష్ణ మూర్తి ప్రజారోగ్య పరిరక్షణకు ఫార్మసిస్టుల సేవలను గురించి కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఔషధ నియంత్రణ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు ప్రయోగశాలలను, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ తదితర మౌలిక వసతులను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫార్మసిస్టులుగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి.మౌనిక, జి.పూర్ణిమ, డాక్టర్ పి.జవహర్‌బాబు, డాక్టర్ పి.నాగరాజు, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య పాల్గొన్నారు.

ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

విశాలాంధ్ర-అమరావతి: ఐటీసీ ఆధ్వర్యంలో అమరావతి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్పంచులు, వీవోఏలు, సీఆర్పీలకు ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమలో అసిస్ట సిఓ అనిల్ కుమార్ ద్వారా ఘన ద్రవ వ్యర్థాలు నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తడి పొడి చెత్తలుగా వేరు చేసి హరితరాయబారులకి అందించాలని సూచించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల తరలించి వాటి నందు ప్రాసెస్ తడి చెత్తను ఎరువుగాను పొడి చెత్తను రీ యూస్ రీసైకిల్ ద్వారా వాటి ఉత్పత్తిని తగ్గించడానికి కృషి చేయాలని కోరారు. క్రార్యక్రమంలో అసిస్ట ట్రైనర్ సిహెచ్ బోలయ్య, ఎంపీడీవో టి.పార్వతి, ఎంపీపీ మేకల హనుమంతరావు. ఏపీవో అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్పంచులు, మెంబర్స్, సీఆర్పీలు, కోఆర్డినేటర్ శ్రీనివాస్, సీవో అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక సోమవారం వారి భవన ఆవరణలో కీ.శే. వేళ్ల నాయుడమ్మ ధర్మపత్ని సీత రామమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు వేళ్ల హనుమంతరావు, సీతా మహాలక్ష్మి దంపతులు అన్నదానం చేశారు. ఈ 92వ అన్నదాన కార్యక్రమాన్ని ప్రముఖ సంఘ సేవకులు, మానవ సేవా సమితి అధ్యక్షులు పీవీ సురేష్ ప్రారంభించి సంఘ కార్యక్రమాలను గూర్చి ప్రశంసించారు. భువనగిరి సుబ్రహ్మణ్యం, అప్పరాజు నాగేశ్వరరావు సంఘ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జి. నాగేంద్రుడు, కృష్ణమూర్తి, వైవి సుబ్బయ్య శర్మ, గోపి, వెంకటేశ్వరరావు, ఎం.వి శర్మ, నాగేశ్వరరావు, వెంకటస్వామి, రాఘవయ్య, శంకర్రావు, పి.రాము పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణులకు బియ్యం వితరణ

విశాలాంధ్ర-వినుకొండ: బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో సిహెచ్. రఘు మాస్టరు ఇంటి వద్ద 102వ బియ్యం వితరణ సోమవారం జరిగింది. 4 నిరుపేద కుటుంబాలకు బియ్యం బస్తాలను అందజేశారు. దాతలు చింతల చెరువు రఘు మాస్టారు, చామర్తి భవాని శంకర్, పుట్టం రాజునారాయణ రావు, రఘు మాస్టారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జీవీ మాధవరావు, మానవ సేవా సమితి అధ్యక్షులు పివి సురేష్ బాబు, ఎం.వి శర్మ, భువనగిరి సుబ్రహ్మణ్యం, అన్నాప్రగడ వెంకటేశ్వర్లు, గోపాలుని నరేష్, చింతలపూడి భద్రయ్య, గాలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-కారంపూడి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఐర్‌బిఎస్‌కె ప్రోగ్రామ్ నోడల్ అధికారి డాక్టర్ ఎస్.రాజేశ్వరి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం సందర్భంగా పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాలలో విద్యార్థులకు చేసిన ఆరోగ్య పరీక్షల వివరాలు, గర్భిణి స్త్రీల పరీక్షలు అనగా మాత్ర పరీక్షలు, హిమోగ్లోబిన్, షుగర్ పరీక్షల వివరాల రికార్డులను ఆమె తనిఖీ చేశారు. ఆరోగ్యకేంద్రం నందు వాసవిసేవాఅన్న ప్రసాద కమిటి ఆధ్వర్యంలో గర్భిణీలకు భోజనము ఏర్పాటు చేశారు. వైద్యాధికారి డాక్టర్ కె లక్ష్మీమౌనిక, డాక్టర్ ఎం రమ్య, సిహెచ్‌వో కె మల్లయ్య, జిల్లా సూపర్‌వైజర్ షేక్ కరిముల్ల, పిహెచ్‌సి సిబ్బంది, ఎంఎల్‌పిహెచ్‌పిఎస్, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్తు మందులు విక్రేత అరెస్టు

విశాలాంధ్ర-కారంపూడి: పట్టణంలో మత్తుమందులు విక్రయిస్తున్న మెడికల్‌దుకాణదారుడ్ని అరెస్టు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మిరియాలగూడెంకు చెందిన నవీన్, మహేష్‌లు నిషేధిత మత్తు మందులతో పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసుల విచారణలో వారు గత కొంతకాలంగా తమకు విక్రయిస్తున్నట్లు తెలపగా, శనివారం పట్టణంలోని సదరు మెడికల్ దుకాణంపై దాడి చేసి దుకాణ యజమానిని అరెస్టు చేసి తెలంగాణ రాష్ట్రానికి తరలించారని తెలిసింది. మెడికల్‌దుకాణ యజమానితో పాటు నవీన్, మహేష్‌లకు రిమాండ్ విధించినట్లు తెలిసింది.

మైనారిటీల సంక్షేమమే లక్ష్యం

ఈద్గా ప్రహరీ శంకుస్థాపనలో ఎంపీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని తిమ్మయపాలెం రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద రూ.40 లక్షల నిధులతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు సోమవారం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ ఈ ఈద్గా ప్రహరీ గోడ అవసరం ఉందని చెప్పగానే మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, చైర్మన్ దస్తగిరి షకిలా వెంటనే తీర్మానం చేసి ఆమోదం ఇవ్వడం, ప్రజల అభిలాషకు ప్రభుత్వం స్పందిస్తున్న సూచిక అన్నారు. అందుకు వారిని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మదర్‌సాకు రోడ్డు పనులు రెండు నెలల్లోపు పూర్తి చేయాలని, నేను మాటిస్తే తప్పకుండా నిలబెడతానని, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం" అని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో ఒక అభివృద్ధి పనీ పూర్తికాలేదు. మాటలే ఎక్కువ, అభివృద్ధి శూన్యం అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రజల కోసం కష్టపడుతున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు మసీదు మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విదేశీ విద్య పథకాన్ని తీసివేసింది, మౌలాలా, ఇమామ్ జీతాలను నిలిపేసింది. మైనారిటీ లోన్లను రద్దు చేసింది" అని ఆయన విమర్శించారు. శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిగ్రీ, పీజీ, ఎంబిబిఎస్ చదువుతున్న ముస్లిం ఆడపిల్లలకు రూ.5000 స్కాలర్‌షిప్ మసీదుల ద్వారా అందిస్తాము" అని జీవీ పకటించారు. మదర్సా అభివృద్ధికి ముస్లిం మత పెద్దలకు రూ.25,000 చొప్పున అందజేశారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఈ మసీదు 450 సంవత్సరాల చారిత్రక పుణ్యక్షేత్రం. ఇదే వినుకొండ సామరస్యానికి గుర్తు" అని పేర్కొన్నారు. మత పెద్దల పాత్ర సమాజ నిర్మాణంలో కీలకమని, తప్పులు జరిగితే కఠినంగా ఖండిస్తూ, తప్పిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తీసుకురావడం అత్యవసరం అన్నారు. గతంలో కొంత మంది వ్యక్తుల ప్రవర్తన వల్ల ముస్లిం కమ్యూనిటీ ప్రతిష్ట దెబ్బతిన్నట్లు గుర్తుచేశారు. మత పెద్దలు రాజకీయాలకు అతీతంగా కమ్యూనిటీలో మంచిని పెంపొందించే బాధ్యతను నెరవేర్చాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, మత పెద్దలు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడ్ల బండలాగుడు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ హరిహర బాలనాగేంద్ర స్వామి తిరునాళ్ల పురస్కరించుకుని తెలుగురాష్ట్రాల స్థాయిలో ఎడ్ల బండలాగు పోటీలను నిర్వహణ కమిటీ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా టీడీపీ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్, నర్సరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. గ్రామంలో 4 వేల ఎకరాలకు సంబంధించిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు చివరి దశలో నిలిచిపోయిందని, పొలాల రహదారులు అధ్వానంగా ఉన్నాయని, ధర్మవరం ఆర్చి నుంచి గురజాల వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని, శ్యామరాజు పురం వద్ద ఉన్న నాగార్జున సాగర్ కుడికాల్వ పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎంపి దృష్టికి తీసుకెళ్లారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరి అంజయ్య, ఎంపిపి యేచూరి సునీత సాయి శంకర్, లింగా రమేష్,యాగంటి మల్లిఖార్జునరావు, జానికీరామయ్య,కుర్రి శివారెడ్డి,పులిహరి,తోటకూర శ్రీను,బూసా రామాంజనేయులు ఉన్నారు. ఈపోటీలను నిర్వహణ కమిటీ పర్యవేక్షించారు.

గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-అమరావతి: గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని సమాజ బాధ్యత కూడా ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ హస్తినాపురం బ్రాంచ్ మేనేజర్ గుడిపూడి వెంకటేశ్వర్లు అన్నారు.జన చైతన్య సమితి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వివిధ గ్రామాల నుండి స్కానింగ్,పలు రకాల వైద్య పరీక్షలను చేయించుకునేందుకు వచ్చిన గర్భిణీలకు సోమవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్నెంట్ డాక్టర్ రవికుమార్ , జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు, తెలుగు రైతు జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి పరుచూరి పూర్ణచంద్రరావు, జన చైతన్య సమితి ప్రతినిధి షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

విశాలాంధ్ర - దాచేపల్లి : పశు సంవర్ధకశాఖ, పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం తక్కెళ్ళపాడు గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధులకు సంబంధించిన వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా 70 కు పైగా పశువులకు నట్టల నివారణ సహా వివిధ రకాల వ్యాధుల నివారణకు చికిత్స చేసి తగిన మందులు ఇచ్చారు. ఈ శిబిరంలో సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, తంగెడ, మాచవరం వైద్యులు నార్ల చెన్నయ్య, వెంకటేశ్వర్లు, ఎల్ ఎస్ ఏ చంద్రశేఖర్, ఏ హెచ్ ఎస్ లావణ్య, పూజిత, అక్షిత, గోపి, రామకృష్ణ తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-దుర్గి: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తారని గ్రంథాలయ అధికారి పులిబండ్ల వేణుగోపి తెలిపారు. సోమవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆయన వారోత్సవాలకు సంబంధించిన కార్యక్రమాల వివరాలను పాత్రికేయులకు వెల్లడించారు. దుర్గి శాఖ గ్రంథాలయ ఆవరణలో ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బరత్తమ్మ ఆదేశాల మేరకు నిర్వహిస్తారన్నారు. బెంగళూరుకు చెందిన శివ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ గ్రంథాలయానికి టీవీ, కంప్యూటర్స్ బహూకరించారని, పాఠకులు, విద్యార్థులు గ్రంథాలయానికి విచ్చేసి ఉచితంగా ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాగులూరి ఫౌండేషన్ సేవలు మరువలేం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రమైన పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిధిలోని 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీలకు బాలింతలకు పోషకులతో కూడిన అల్పాహారాన్ని మాగులూరి ఫౌండేషన్ ద్వారా అందించడం అభినందనీయమని డాక్టర్ గౌస్ కోసే, డాక్టర్ ఆదిత్య అన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నారై భాను ప్రకాష్ మాగులూరి ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత పది సంవత్సరాల నుండి అన్ని వర్గాల ప్రజలకు పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ల్యాప్టాప్‌లు, రైతన్నలకు మేలైన విత్తనాలు, వృద్ధులకు దుప్పట్లు, దుస్తులు అందజేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఎం కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్ కుమార్, కొండవీటి ప్రసాదు తదితరులు పాల్గొని 200 మందికి పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించారు.

ఉపాధి హామీ పనులు గుర్తించండి: ఏపీఓ

విశాలాంధ్ర-పెదకూరపాడు: చిన్నమెక్కన లింగంగుంట్ల గ్రామాలలో సోమవారం ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు సచివాలయం కార్యాలయం వద్ద నిర్వహించారు. మండల ఉపాధి హామీ ఎపిఓ కోటమ్మ మాట్లాడుతూ 2026-27కు ఉపాధి హామీ పనులను ముందుగానే గుర్తించాలని అన్నారు. ముఖ్యంగా పనులు గుర్తించే విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్ ముఠా మేటీలు ముందుగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, ఉపాధి హామీ కూలీలకు పని కల్పించే విధంగా కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

శ్రీనగర్ వద్ద రోడ్డు ప్రమాదం..

విశాలాంధ్ర - దాచేపల్లి : రాష్ట్రీయ ప్రధాన రహదారిపై శ్రీనగర్ వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. చెన్నై నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న కారు అతి వేగంతో పల్టీలు కొడుతూ బోల్తా పడింది. అందులో ఉన్న ముగ్గురు ప్రయాణీకులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. క్షతగాత్రులను గురజాల ప్రభుత్వసుపత్రికి తరలించారు.

గ్రామీణ ప్రజల ఆర్థిక స్వావలంబనలో బ్యాంకుల పాత్ర కీలకం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని వై కన్వెన్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన రుణ వితరణ కార్యక్రమం' (లోన్ మేళా)లో ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లాలోని రైతులకు, స్వయం సహాయక సంఘాలకు, చిన్న వ్యాపారులకు మరియు చేతివృత్తి ఆధారంగా జీవనం సాగించే కుటుంబాలకు రుణాల మంజూరు పత్రాలు, చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ. గ్రామీణ ప్రజల ఆర్థిక స్వావలంబనలో బ్యాంకుల పాత్ర అత్యంత ప్రాధాన్యమైందని అన్నారు. పల్నాడు జిల్లాలో ఇప్పటివరకు డ్వాక్రా మహిళా సంక్షేమ సంఘాలకు మాత్రమే రూ.650 కోట్ల రుణాల మంజూరు చేయడం చారిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. రైతులకు పంటరుణాలు, పండ్ల తోటలు, పశుపోషణ, నీటి సదుపాయాల అభివృద్ధి, పాల ఉత్పత్తి పెంపు వంటి వ్యవసాయ కార్యకలాపాలకు రుణ మంజూరులో బ్యాంకులు మరింత సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ: రుణాల మంజూరు ప్రక్రియలో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకం. ప్రజలు సమర్పించే అప్లికేషన్లు, పత్రాలు, రికార్డులు సక్రమంగా ఉంటే రుణ మంజూరు ప్రక్రియ సులభంగా సాగుతుంది. అందరూ పారదర్శకత్వంతో ఉండాలి. బ్యాంకులు బాగుంటే మనం బాగుంటాం. బ్యాంకులు బలంగా ఉంటే గ్రామాలు బలపడతాయి, రైతులు బలపడతారు, వ్యాపారాలు విస్తరిస్తాయి. గ్రామీణ ప్రజల అభివృద్ధి బ్యాంకుల చేతుల్లోనే ఉంది' అని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు వేగంగా మారుతున్నాయని, మారుతున్న ఆర్థిక వ్యవస్థలో గ్రామీణ ప్రజలకు డిజిటల్ బ్యాంకింగ్ అవగాహన తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, పల్నాడు జిల్లా బ్యాంకింగ్ కోఆర్డినేషన్ కమిటీ అధికారులు, వేర్వేరు బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ సంఘ నాయకులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రామాల నుండి లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిబంధనలను సడలించి పత్తి కొనాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: నిబంధనలను సడలించి ప్రత్తిని కొనుగోలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్‌ఐ ఎన్.వంశీకృష్ణకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సోమవారం అందించారు. చాప్టర్ 2 ప్రకారం రైతు వద్ద ఉన్న ప్రత్తిలో తేమ శాతం 12 నుండి 20 శాతం వరకు పెంచాలన్నారు. రైతులు రాష్ట్రంలో ప్రత్తిని ఎక్కడైనా అమ్ముకోవచ్చును అనే పాత నిబంధనను కొనసాగించాలని, సాధ్యం కాని పక్షంలో కనీసం ఉమ్మడి జిల్లా వరకైనా అను మతి మంజూరు చేయాలన్నారు. కపాస్ కిసాన్ యాప్‌ను రద్దు చేసి వ్యవ సాయ శాఖ ద్వారా ప్రత్తి అమ్మకాలకు అనుమతి పత్రాలు ఇవ్వాలన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలను పెంచాలన్నారు. పెదకూరపాడులో కూడా సిసిఐ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కొనుగోలు ప్రారంభించాలని కోరారు. ఆయా సంఘాల ప్రతినిధులు దర్శి శేషారావు, ఎంమస్తానావు, జాగర్లమూడి రఘుపతిరావు, బి శ్రీనివాసరావు, ఎం సురేష్, బిలాల్ పాల్గొన్నారు.

గుంటూరు నగర ఏపీ ఎన్‌జీజీఓ సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగర ఏపీ ఎన్‌జిజిఓ సంఘం ఎన్నికలు స్థానిక ఎన్జీవో కల్యాణ మండపంలో సోమవారం ఏకగ్రీవంగా జరిగాయి. నగర అధ్యక్షుడిగా ఎస్‌పిఎస్ సూరి(వైద్య,ఆరోగ్యశాఖ), కార్యదర్శిగా సిహెచ్ కళ్యాణ్ కుమార్(వాణిజ్య పన్నులశాఖ), కోశాధికారిగా కోటేశ్వరరావు(జిజిహెచ్), అసోసియేట్ అధ్యక్షులుగా డాక్టర్ వి.విజేత, ఉపాధ్యక్షులుగా కె.చిన్నారావు, బి.సాంబశివరావు, ఎస్.రామ కృష్ణారావు, పీవీ భావనారాయణ, మహిళా ఉపాధ్యక్షురాలుగా బి.విజయలక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్.రామకృష్ణారావు, సంయుక్త కార్యదర్శిగా ఎం.శ్రీనివాసరావు, డి.వి.మురళీకృష్ణ, బి.దుర్గారావు, జి.పాండురంగారావు, బి.అంకమ్మరావు, మహిళా సంయుక్త కార్యదర్శిగా పి.సునీత, డీఈసీ మెంబర్లుగా ఎం.శ్రీనివాసరావు, టీవీ శ్రీనివాసరావు, ఎం.రత్న కుమారి, పి.వి నారాయణమ్మ, ఎం.నాగ పావనిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు డి.డి నాయక్, సహాయ ఎన్నికల అధికారిగా అమరావతి యూనిట్ అధ్యక్షులు అశోక్ కుమార్‌లు వ్యవహరించారు. నామినేషన్ కార్యక్రమానికి ముందుగా భారీ సంఖ్యతో ఉద్యోగులతో ర్యాలీ జరిగింది. నూతన కార్యవర్గమును జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగూరు షరీఫ్‌లు పూల మాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి డి.డి నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, కృష్ణ కిషోర్, సయ్యద్ జానీబాషా, వెంకటరెడ్డి, విజయ్, తాలూకా సంఘ నాయకులు హనుమంతరావు, మణిరావు తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో పోటీలకు వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉమ్మడి గుంటూరు జిల్లాల ఖోఖో పోటీలు శనివారం పల్నాడు జిల్లా, వినుకొండ లయోలా హైస్కూల్లో జరిగాయి.
అండర్-14 విభాగంలో ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏడవ తరగతి చదివే ఎస్.హేమలత నవంబర్‌లో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.
రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన హేమలతను పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఎస్‌కె బషీరా, గ్రామ పెద్దలు కాట్రగడ్డ మధుసూదన రావు, గ్రామ మాజీ సర్పంచ్‌లు షేక్ చిన్న రంగా, షరీఫ్, ఈపూరి బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు మెల్లంపూడి రవి, నూతక్కి రవి, కె.సతీష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పలువురు హేమలతను అభినందించారు.
ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో హేమలత విజయం సాధించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,
గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

స్వీయ రక్షణ విద్యపై శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-కారంపూడి: స్థానిక ఏపీ మోడల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్వీయ రక్షణ విద్యపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్విని విద్యార్థులకు స్వీయ రక్షణ పద్ధతులు, అవగాహన మరియు అనువర్తనాలపై ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎ సుహాసిని మాట్లాడుతూ "విద్యతో పాటు స్వీయ రక్షణ విద్య కూడా ప్రతి విద్యార్థినికి అత్యంత అవసరం. విపత్కర పరిస్థితుల్లో అమ్మాయిలు తమను తాము రక్షించుకునే సామర్థ్యం సాధించుకోవాలి" అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఝాన్సీ లక్ష్మీబాయి స్వీయ రక్షణ విద్యా కార్యక్రమం ప్రస్తుత కాలంలో ప్రతి విద్యార్థినికి తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన శిక్షణ అని తెలిపారు. పాఠశాలలో వారానికి రెండు రోజులు చొప్పున 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఈ శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) : గురజాల
I.P. No. 39 / 2025

బిట్వీన్ :
షేక్. అక్బర్ సలీమ్ ...పిటిషనర్
మరియు
1)కోరమాండల్ అగ్రిసైన్సెస్, రిప్రజెంటెడ్ బై ఎస్ శంకర సుబ్రహ్మణ్యం, 2)సుమిటోమో కెమికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, రిప్ బై చేతన్ శాంతిలాల్ హీవా, 3)అడ్వాన్స్ పెస్టిసైడ్స్, రిప్ బై హర్షాలాల్ టమ్‌బట్, 4) ఇఫ్‌కో యమ్.సి. క్రాప్ సైన్సెస్, రిప్ బై మనోజ్ వర్ష్నీ, 5)గ్లోబల్ అగ్రిసోల్ ఇండియా ప్రై. లిమిటెడ్, రిప్ బై నవీన్ నాగిరెడ్డి, 6) సినర్జీ ఆగ్రో కెమికల్ ప్రై. లిమిటెడ్, రిప్ బై కె. వెంకట రెడ్డి, 7)సుమిర్ కెమికల్ ఇండస్ట్రీస్ ప్రై లిమిటెడ్, రిప్ బై బినామ్ షైలేష్ ఫా, 8) రామ్‌సీడ్స్ క్రాస్ ప్రై లిమిటెడ్, రిప్ బై గోపాల్ రామ్ బ్రదర్స్, 9)కెపిర్ క్రాప్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్ బై సతీష్ రెడ్డి వలగాల, 10)యు.యస్. అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్ బై ఉన్నం శ్రీనివాసరెడ్డి, 11) వాల్యమ్ ప్రోసైనెన్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్ బై రాచకొండ వెంకట పరీక్షిత్ ముంద్రా, 12) విల్లోవుడ్ క్రాప్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్ బై పరీక్షిత్ ముంద్రా, 13)యస్.వి. యమ్ అగ్రీల్యాబ్స్, రిప్ బై శ్రీముక్తానంద్ అగర్వాల్, 14)గంగోత్రి న్యూట్రియన్ట్స్, రిప్ బై కె.మధురమ్ రెడ్డి,15) రాడికో క్రాప్ కేర్‌సైన్సెస్, రిప్ బై ఎ. శ్రీనివాసులు,త 16)భాస్కర్ ఆగ్రో కెమికల్స్, రిప్ బై పట్టాభి రామారావు పోసాని, 17)ఆస్‌తో క్రాప్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్ బై సుబ్బారావు పోగోలు, 18) ప్రివిలైఫ్ సైన్సెస్, రిప్ బై బి.రామక్రిష్ణ, 19)సమృధి కిసాన్ బయోటిక్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్ బై పిచ్చయ్య పేలపుండి, 20) కవితా లైఫ్ సైన్సెస్, రిప్ బై ప్రొప్రయిటర్ పేరు తెలియదు, 21) ఏసియన్. క్రాప్ కేర్, రిప్ బై జగదీష్ గార్లపాటి, 22) స్టార్ క్రాప్ కేర్, రిప్ బై గంగరేగు వలస, 23) ఇండియన్ క్రాప్‌కేర్, రిప్ బై ప్రొప్రయిటర్ పేరు తెలియదు, 24) సన్‌షైన్ ఖ.యస్.సి., రిప్ బై ప్రొప్రయిటర్ పేరు తెలియదు, 25) నవయుగ అగ్రిటెక్, రిబ్ బై పిచ్చయ్య, 26) ఖమిక్స్ లైఫ్ సైన్సెస్, రిప్ బై ప్రొప్రయిటర్
....రెస్పాండెంట్స్

పై నెంబరు పిటీషన్‌ను పిటిషనర్ దాఖలుచేసి యున్నాడు. పై నెంబరు పిటీషన్‌కు సంబంధించి శ్రీ కోర్టువారు బై పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీచేయమని ఆర్డరువేసి ఉన్నారు. కావున **ది.20-11-2025**న పై పిటీషన్‌కు సంబంధించి వాయిదా అయి వున్నది. ఆరోజు మీరు గాని, మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు, లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : **20-11-2025.**

శ్రీ కోట శ్రీనివాసరావు గారు
అడ్వకేట్, గురజాల. సెల్ : 9866469668

CHANGE OF NAME
I, BONDILI BHARATHI BAI (Old Name), W/o. **KONATHAM SANJEEVA REDDY**, Resident of Door No:16-5-212/2, 1/2nd Lane, Near Mani Hotel Center, Balaji Nagar, Old Guntur, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my name as **KONATHAM BHARATHI** (New Name) W/o. **KONATHAM SANJEEVA REDDY**. Hereafter my name is known as **KONATHAM BHARATHI** (New Name) W/o. **KONATHAM SANJEEVA REDDY**.

UCO BANK (భారత ప్రభుత్వరంగ సంస్థ)
వడ్లమూడి బ్రాంచి, వడ్లమూడి గ్రామం, గుంటూరు-తెనాలి రోడ్డు, గుంటూరు జిల్లా, ఎపి-522213, ఫోన్ : 08644-258877, 9230502189.
E-mail: vadlam@ucobank.co.in

బంగారు నగల వేలము బహిరంగ నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారునగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను నిర్ణీత గడువులో చెల్లించి ఆభరణములను విడిపించుకొనలేదు. ఋణము చెల్లించవలసిన కాలము తీరినందున సదరు దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీత(ల) ఖాతాలలో తనఖావుంచబడిన బంగారునగలు **ది.27-11-2025, గురువారం ఉ।। 10.00 గం।।ల నుండి సా।। 4-00 గం।।ల** వరకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ/ ఆన్‌లైన్/ ప్రైవేట్ వేలము ద్వారా విక్రయం జరుగును. నియమ-నిబంధనలు : **1)** ఆసక్తిగల కొనుగోలుదారులు ఈ దిగువ పేర్కొనబడిన ధరావత్తు సొమ్ములను **ది.27-11-2025న మధ్యాహ్నం 12.00 గం।।లకు** ముందు చెల్లించవలెను, **2)** ఏ కారణము తెలుపకనే వేలమును ఏ బిడ్ నైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకునకు అధికారము కలదు, **3)** బ్యాంకునకు వేలం విధానాన్ని/ టెండర్‌ను, సఫలీకృత బిడ్డర్‌ను ప్రకటించుటకు ముందు, ఎప్పుడైనను రద్దుచేయుటకు హక్కు / స్వేచ్ఛ కలదు, **4)** ఒకవేళ వేలము అదే రోజున పూర్తి కానియెడల, సదరు వేలమును మరుసటి రోజులలో సదరు అదే నియమనిబంధనలతో నిర్వహించబడును, **5)** ఒక వేళ ఖాతాదారుడు మరణించినచో వేలమును సంబంధించిన అన్ని షరతులు నామినీ/ చట్టబద్ధ వారసులకు వర్తించును. ఋణగ్రహీతలు అసలుతో నేటి వరకు వర్తించు వడ్డీ మరియు ఇతర ఖర్చులు వేలమునకు ముందు చెల్లించవలెనని గమనించగలరు. అట్లు విఫలమైనచో తనఖావుంచబడిన బంగారు నగలను విక్రయించబడును మరియు ఏమైనా బకాయి మిగిలి ఉంటే వడ్డీ మరియు ఇతర ఖర్చులతో చట్టరీత్యా వసూలు చేయబడును. ఏవిధమైన విచారణలు మరియు నియమనిబంధనలకు బ్యాంక్ శాఖను సంప్రదించవచ్చును.

ఖాతాదారుని పేరు మరియు అడ్రస్సు	లోన్ అకౌంట్ నెంబరు	మొత్తం గ్రాములలో	ధరావత్తు సొమ్ము రూ.
శ్రీ కొండ క్రాంతి, తండ్రి: తిరపతిరావు, ఉండవల్లి సెంటర్, 13-601, తాడేపల్లి, గుంటూరు, ఎ.పి.-522501.	21890610076248	24	10,000/-

తేది : **10-11-2025**, స్థలం : వడ్లమూడి సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్, వడ్లమూడి బ్రాంచి.

CHANGE OF NAME
I,GADE JANARDHANAMMA Changed my name to GUNDLAKUNTA NEELA KUMARI after my marriage to Gundlakunta Hanimi Reddy on 03-Nov-1984 vide Edlapadu Mandal Tahsildar certificate referencing SPL. REG.No.176/2025-B dated 01.07.2025 and Marriage affidavit dated 30.06.2025 sworn before notary M.Ramanuja Chari, Guntur.

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)గారి కోర్టులో
E.P. No. 20 / 2024 in O.S. No. 115 / 2017

బిట్వీన్ :
కోలా అనసూర్యమ్మ ....డి. హెచ్.ఆర్/ వాది
మరియు
లేట్ మేకపోతుల వెంకటేశ్వర రెడ్డి గారి వారసులు
1. సంకటి సరస్వతి మరియు ఇతరులు
....జె. డి. ఆర్స్ / ప్రతివాదులు

To:
జె.డీఆర్/ప్రతివాదులు నెం.2:చిటిమిరెడ్డి శివ నాగలక్ష్మి, W/o. నరేంద్ర రెడ్డి,R/o.డోర్ నెం:7-253, ముత్యాలం పాడు గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
పై కోర్ట్ లో వాది మీపై దావా దాఖలుచేసి మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీకు ముట్టియుండ నందున శ్రీ కోర్ట్ వారు నోటీసులు నిమిత్తం **ది:19-11-2025** తేదీన వాయిదా రోజు **ఉ।।గం.10.30ని।।**లకు పై కోర్ట్ వారి ఎదుట హాజరై మీకు ఆరోపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు లేనిచో మీ పరోక్ష మందున తీర్మానించగలరు.
వాయిదా తేది : **19-11-2025.**

దుగ్గరాజు అనంత రామయ్య, కర్రా చిన్న కోటేశ్వరరావు
డి.హెచ్.ఆర్/వాది తరపు న్యాయవాదులు, గురజాల.

పాస్‌పోర్ట్ పోయినది
గుంటూరు సిటి, నగరంపాలెం, మసీదు వీధి, డోరు నెం.26-11-9రు కాపురస్తులు (లేటు) కొణతం చిరంజీవి గారి కుమార్తె **కొణతం శశి కిరణ్** (సెల్: 91826 56800) అను నేను తెలియజేయునది- నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **A4393564** (జారీ చేసిన తేదీ: 27-11-1997 మరియు గడువు ముగియు తేదీ: 26-11-2007 - హైదరాబాద్) ఒరిజినల్‌ను ది.15-09-2025న నా ఇంటి వద్ద నుండి గుంటూరు జిల్లా కోర్టు వద్దకు జిరాక్సు నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పాస్‌పోర్ట్ పోయినది
గుంటూరు సిటి, నగరంపాలెం, మసీదు వీధి, డోరు నెం.26-11-9రు కాపురస్తులు (లేటు) పాటేటి యేసురత్నం గారి కుమారుడు **పాటేటి సుబ్బయ్య** (సెల్: 72909 24077) అను నేను తెలియజేయునది- నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **A9687562** (జారీ చేసిన తేదీ: 22-05-2001 మరియు గడువు ముగియు తేదీ: 21-05-2011 - హైదరాబాద్) ఒరిజినల్‌ను ది.15-09-2025న నా ఇంటి వద్ద నుండి గుంటూరు జిల్లా కోర్టు వద్దకు జిరాక్సు నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ఫిర్యాదులను మెరుగ్గా పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో ప్రజలు నుంచి వివిధ శాఖలకు అందించిన ఫిర్యాదులను దరఖాస్తుదారుల సంతృప్తి స్థాయిని మెరుగుపరిచేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మి కుమారి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 261 అర్జీలు ప్రజలు అందించగా, వీటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరపాలక సంస్థ పరి ధిలో చేపట్టే అభివృద్ధి పను లను నిర్దేశిత గడువు మేరకు పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కమిషనర్ నాయిబ్రాహ్మణ కాలనీ, ఎస్వీఎన్ కాలనీ, స్వర్ణభారతీ నగర్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో కార్పొరేటర్ శ్రీరాంప్రసాద్, డిఈఈ రమేష్ బాబు, ఇంజనీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు పరిష్కారానికి శ్రద్ధ చూపాలి

గుంటూరు నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 24 ఫిర్యాదులు తీసుకొని, అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు.

ప్రజాస్వామ్యబద్ధంగా ఎంపీపీ ఎన్నిక: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ ఎన్నిక ఆర్డిఓ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ గత ఎంపీపీ వైసీపీ గవర్నమెంట్లో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డాదని, అంతేకాకుండా వైఎస్సార్ జలకళ పథకంలో లక్షల రూపాయలు దోపిడీ చేయడం జరిగిందని, దానికి సంబంధించిన నగదు వైసీపీ నాయకులు ఖాతాల్లోకి వెళ్లిందని సాక్షాదారాలతో నిరూపించడం వల్ల అప్పటి ఎంపీపీని పోలీసులు అరెస్టు చేయటం జరిగిందని తెలిపారు. అలాంటి అవినీతిపరులు ఉండకూడదని ఉద్దేశంతో అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగిందని, దీనికి స్పందించిన వైసీపీ ఎంపీటీసీలు కూడా ఈ ఎంపీపీ ఎన్నికల్లో పాల్గొని మద్దతు తెలపడంతో ఎంపీపీ ఎన్నిక లాంఛనప్రాయం అయిందన్నారు. మా ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని, అందుల్లో పెదకాకాని మండలం రాజధానికి సమీపంలో ఉంది కావున ఈ మండలాన్ని ముందు ముందు మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. మండల టీడీపీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల తగ్గట్టు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ 2025 ద్వారా ఉపాధ్యాయులు నియమిం చినప్పటికి తగినంతగా ఉపాధ్యా యులు నియమించకపోవడం వల్ల విద్యా వ్యవస్థ కుంటు పడుతోందని, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నియమించాలని రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు కోరారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో వారు మాట్లాడుతూ ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు పూర్తి అయిందని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ వెంటనే చొరవ చూపి విద్యార్థులు ఎక్కువగా ఉన్న చోట ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, కుదరని పక్షంలో అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను ఆయా ఖాళీలలో నియమించాలని కోరారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుల స్థానంలో ఖాళీలను భర్తీ చేయకపోవడం వల్ల అవసరత ఏర్పడిందని అన్నారు. మెడికల్ లీవ్, మెటర్నటీ లీవ్‌లో ఎక్కువ నెలలు ఉండటం వల్ల ఆయా పాఠశాలల్లో బోధన కుంటు పడుతుందని తెలిపారు. పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులు అదేవిధంగా సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు మూల్యాంకన పుస్తకాలు వంటి కార్యక్రమాల వల్ల బోధన ఇబ్బంది జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ వెంటనే చొరవ చూపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్టీయూ పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వడ్లను జయప్రకాష్, నాదెండ్ల మండల అధ్యక్షులు షేక్ మక్బూల్ బాషా, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, ఎడ్లపాడు మండల అధ్యక్షులు జి.కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు బొంత రవి, ప్రధాన కార్యదర్శి మస్తాన్ వలి, వడితే రమణ నాయక్, చావలి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట : పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు పల్నాడు కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా వ్యాప్తంగా వచ్చే ఫిర్యాదుదారుల సౌకర్యార్థం నూతనంగా అన్న క్యాంటీన్ను ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్నా క్యాంటీన్‌లు పేద ప్రజల నుంచి అపూర్వ ఆదరణ పొందుతున్నాయని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదుదారులకు ఈ క్యాంటీన్ మరింత సౌకర్యవంతంగా ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తాం" అని తెలిపారు. కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ ద్వారా నాణ్యమైన భోజనం అందుబాటు ధరలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అందెశ్రీ మృతికి అహ్మద్ బేగ్ సంతాపం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ ఒక ప్రకటనలో అన్నారు. అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ బేగ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయనకు 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారంతోపాటు 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం లభించగా 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లభించడంతో ఆయనకు అరుదైన గౌరవం లభించిందని తెలిపారు.

చలో ఢిల్లీ విజయవంతం చేయండి: ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర-పెదకూరపాడు: చలో ఢిల్లీ విజయవంతం చేయడం ద్వారా దేశానికి ఎమ్మార్పీఎస్ ఒక దిక్సూచిలా నిలబడాలి అని కంచర్ల జానుబాబు మాదిగ అన్నారు . ఆయన మాట్లాడుతూఈనెల 17వ తేదీన ప్రతి సంఘం తమ నేతలను కార్యకర్తలను తరలిస్తూనే ఒక్కొక్కరు ఒక్కో విద్యార్థినైనా తీసుకొని రావాలని నియోజకవర్గ మాదిగ సోదరులకు తెలిపారు. సామాజిక న్యాయం కోరుకునే అన్ని వర్గాల శక్తులను నవంబర్ 17న ఢిల్లీకి వచ్చేలా చూడండి అని పిలుపునిచ్చారు.

అందెశ్రీ మృతి సాహితీ లోకానికి తీరని లోటు

విశాలాంధ్ర-అమరావతి: సామాజిక స్పృహతో తెలంగాణ కోసం ఉద్యమ స్వరూపంతో రాసి పాడిన గీతాలు జేజేలు పలకటంతో ప్రజా కవిగా ప్రజల హృదయాల లో స్థిరత్వాన్ని పదిల పరచుకున్న వాగ్గేయకారుడు అందెశ్రీ మృతి సాహితీ లోకానికి, ప్రజా ఉద్యమ స్వరూపానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ అన్నారు. అమరావతిలోని ప్రజా నాట్యమండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజా కవి వాగ్గేయకారుడు మాయమైపోతున్నడమ్మా మనిషన్న వాడు అనే గీతాన్ని ప్రజలకు అందించి మన నుండి దూరమైపోయాడని తెలిపారు. అందెశ్రీ మృతితో ఒక ప్రజాకవి, వాగ్గేయకారుడిని తెలుగు ప్రజలు కోల్పోయారని రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతా పం తెలియజేసి, కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, రంగస్థలం నటులు చిక్కాల ఉద య శేఖర్, బత్తినేని రామయ్య, గుంటూరు రాజు, గుదే పానయ్య, నల్గొండ శివయ్య, మాదాసాంజనేయులు, ఎం.పేతురు తదితరులు నివాళులర్పించారు.

కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర కాపు కార్పొరే షన్ డైరెక్టర్‌గా తెలుగుదేశం పార్టీ నాయకులు విన్నకోట శ్రీనివాసరావును నియమించారు. సోమవారం సాయంత్రం విడుదలైన నామినేటెడ్ పదవుల జాబితాలో విన్నకోట శ్రీనివాసరావు పేరును ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పదవిని కేటాయించిన మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కాపు సామాజికవర్గం అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీకి భూమిపూజ

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతిలో క్రీడా రంగానికి కొత్త ఉత్సాహాన్ని తెచ్చే ప్రాజెక్ట్‌గా ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సోమవారం పిచ్చుకలపాలెంలో 12 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీకి భూమిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ భారత క్రికెటర్ ఎంఎస్‌కే ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్‌కే ప్రసాద్ మాట్లాడుతూ అమరావతిని క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. 12 ఎకరాల్లో రూపుదిద్దుకోనున్న ఈ సముదాయంలో ప్రపంచ స్థాయి శిక్షణ సదుపాయాలు, ప్రాక్టీస్ గ్రౌండ్లు, అంతర్జాతీయ ప్రమాణాల స్టేడియం నిర్మించనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రతిభను వెలికితీసి, మెరుగైన శిక్షణతో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ఈ అకాడమీ ప్రధాన ఉద్దేశమన్నారు. **సదుపాయాలు:** ఆధునిక నెట్‌లతో కూడిన ఇండోర్ ట్రైనింగ్ అకాడమీ(400 మంది శిక్షణార్థులకు సామర్థ్యం), అంతర్జాతీయ రెసిడెన్షియల్ పాఠశాల (1,000 మంది విద్యార్థులకు సదుపాయం) క్రీడాకారులు, సందర్శక జట్ల కోసం వసతి, హాస్టల్ సదుపాయాలు, స్థానిక టోర్నమెంట్ల నిర్వహణకు మినీ క్రికెట్ స్టేడియం, అత్యాధునిక జిమ్‌లు, ఫిజియోథెరపీ, పునరావాస కేంద్రం, ఫిట్‌నెస్, కండిషనింగ్ కోసం ఇండోర్-అవుట్‌డోర్ ట్రైనింగ్ జోన్లు, ఒలింపిక్ ప్రమాణాల ఈత కొలను, ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు, ఈ ప్రాజెక్ట్ ద్వారా అమరావతిలో క్రీడా మౌలిక వసతులు మరింత బలోపేతం కానున్నాయని, క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని అధికారులు తెలిపారు.

నల్లగట్ల స్వామిదాస్ స్వాగతం

విశాలాంధ్ర-తిరువూరు: అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన నియోజకవర్గ వైసిపి ఇంఛార్జి నల్లగట్ల స్వామిదాస్, సుధారాణి దంపతులకు సోమవారం నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియ చేసిన 12వ వార్డు మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ గుమ్మా వెంకటేశ్వరి పాపారావు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ వెలుగోటి విజయ లక్ష్మి, కౌన్సిలర్ తంగిరాల వెంకట రెడ్డి, వైసిపి నాయకులు వెలుగోటి ఆదినారాయణ, 12వార్డు వైసిపి నాయకులు వేమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, 1వ వార్డు వైసిపి అధ్యక్షులు కొలికపొగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దాళ్వా వరి పంట మంజూరుకు కృషిచేస్తా : వేదవ్యాస్

విశాలాంధ్ర-బంటుమిల్లి :- రెండో పంట దాళ్వా వరి సాగు చేసుకునేందుకు ప్రభుత్వంతో చర్చిస్తానని గత మల్లేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ అన్నారు.సోమవారం పాత్రికేయులతో మాట్లడుతు నియోజకవర్గంలో తీర ప్రాంత భూమి ఎక్కువగా ఉన్నందున అపరాలు పండే అవకాశం తక్కువగా ఉందని అన్నారు. ప్రధానంగా బంటుమిల్లి కాలువ కింద సాగయ్యే కృత్తివెన్ను ,బంటుమిల్లి మండలాలకు తప్పనిసరిగా రెండవ వరి పంట దాళ్వా మంజూరు చేయవలసిన అవసరం ఉందన్నారు.అలాగే రామరాజు ఛానల్ పరిధిలో కూడా కొంతవరకు రెండో పంట అవసరం ఉందని చెప్పారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రైతులకు హామీనిచ్చారు. ప్రస్తుతం కోతలు జరుగుతున్నందున రెండవ పంట విషయమై త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కూడా ఈ విషయంలో అనుకూలంగా వున్నారని తాను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.సత్వరమే నిర్ణయం తీసుకునేందుకు త్వరగా జిల్లాస్థాయి ఇరిగేషన్ బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఆయన జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు..

17న ఢిల్లీలో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గన్నవరం : సుప్రీంకోర్టు సీజే బి ఆర్ గవాయ్ మీద జరిగిన దాడిని ప్రజాస్వామ్యం పైన రాజ్యాంగ మీద జరిగిన దాడిగా గుర్తించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు కృష్ణాజిల్లా ఇంచార్జ్ జలదంగి జలదంకి నరసింగరావు మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నవంబర్ 17న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన జయప్రదం చేయాలని గన్నవరం టౌన్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మంద వేణు మాదిగ కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి కోట కృష్ణమోహన్ మాదిగ విజయవాడ రూరల్ మండలం ఇంచార్జ్ కొక్కిలిగడ్డ కమల రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కోండ్రు దాసు మాదిగ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బొకినేల కిరణ్ చోడవరపు వెంకటేశ్వరరావు వేల్పుల గోపి మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్కా సోలార్ పవర్ రూఫ్ టాప్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని సత్యనారాయణపురం సాయిబాబా గుడి ఎదురుగా నందిగామ కు చెందిన గోపు కిరణ్ కుమార్ ఏర్పాటు చేసిన ఆర్కా సోలార్ పవర్ రూఫ్ టాప్ ప్లాంట్ ను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్లాంట్‌ను భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ - ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా ఏర్పాటు చేయడం విశేషమని అన్నారు. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వేగవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు.సౌరశక్తి అనేది ఎప్పటికీ తరగని సహజ వనరు అని ఇది శిలాజ ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది" అని అన్నారు.సౌర విద్యుత్ ఉత్పత్తి సమయంలో హానికరమైన వాయువులు లేదా నీటి కాలుష్యం ఉత్పత్తి కాకపోవడం వలన వాతావరణ మార్పులను నియంత్రించడంలో ఇది సహాయపడుతుందని వివరించారు. ఇళ్లపై లేదా వ్యాపార సంస్థలపై సోలార్ ప్యానెల్స్ అమర్చుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకోవచ్చు. స్థానిక వనరుల వినియోగం ద్వారా దేశ శక్తి భద్రత బలపడుతుంది," అని తెలిపారు.బిఅలాగే నెట్ మీటరింగ్ వంటి ప్రభుత్వ ప్రోత్సాహకాల ద్వారా ప్రజలు తాము ఉత్పత్తి చేసిన అదనపు విద్యుత్తును విక్రయించి ఆదాయాన్ని పొందవచ్చని, సోలార్ వ్యవస్థలకు నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉంటాయని చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి దూరదృష్టి నాయకత్వంలో

భారత్ పునరుత్పాదక శక్తి రంగంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తోంది. అదే దారిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సౌరశక్తి వినియోగంలో ఆదర్శంగా నిలుస్తోంది," అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.భవిష్యత్తులో సాంప్రదాయ ఇంధన వనరులు తగ్గిపోతున్న నేపథ్యంలో సౌరశక్తి ఒక శాశ్వత, సమర్థవంతమైన మరియు పర్యావరణహిత పరిష్కారంగా నిలుస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సాయి ప్రసాద్, శ్రీరాం చిన్నబాబు ,నూకల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ దేవర గుడికి శంకుస్థాపన

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం పెదపూడి గ్రామంలో నిర్మిస్తున్న తాతా వంశీయులదేవతైనఅంకమ్మ దేవర గుడి భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వర రావు ముఖ్య అతిథులుగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించికొనసాగించినఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వీరంకి తులసీదాస్, నాయకులు తాతా సత్యనారాయణ (నాని), తాతా నారాయణరావు, తాతా ప్రభాకరరావు, తాతా శివాజీ, తాతా దుర్గాప్రసాద్, పామర్తి శివ కుమార్, యార్లగడ్డ శ్రీనివాసరావు, వీఆర్వో కె బి రాజేంద్రప్రసాద్ తదితరులు మహిళలు అధిక సంఖ్యలో హాజరైనారు

నేతి బీరకాయలకు పెరిగిన గిరాకి

విశాలాంధ్ర, కూచిపూడి : కార్తీక మాసంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన ఆహారంలో నేతి బీరకాయ ముఖ్యమైనది. దీనిని తినాలనే ఆచారం తరతరాలుగా వస్తుండడంతో వాటికి గిరాకీ పెరిగింది. మరొక పది రోజులలో కార్తీకమాసం ముగిస్తుండడంతో వాటి ధరలకు రెక్కలు వచ్చాయి. కార్తీక మాసంలో ఆవు జున్ను, నేతి బీరకాయ, కంద,బచ్చలి, పెద్ద ఉసిరికాయతో చేసిన పదార్థాలను నెల రోజుల లోపు ఏదో రోజున తీసుకోవాలని ఆచారంగా వస్తోంది. ఆశ్వీయుజ మాసంలో కురిసిన వర్షాలతోనేతిబీరకాయ మొక్కలు దెబ్బతినడంతో అమ్మకందారులుఅధిక ధర చెల్లించి తీసుకువచ్చి వినియోగదారులకు అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మోటో జి67 పవర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ: మొబైల్ టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి, భారతదేశ ప్రముఖ ఎఐ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా, ఈరోజు 15కె విభాగంలో భారీ 7000 బ్యాటరీతో తన అత్యుత్తమ కెమెరా ఫోన్ మెటో జి67 పవర్ విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరికరం సెగ్మెంట్‌లో అన్ని కెమెరాల నుండి 4కె వీడియో రికార్డింగ్‌తో అత్యుత్తమ 50యంపి సోనీ 600 కెమెరా, శక్తివంతమైన స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జెన్ 2 ప్రాసెసర్, గొరిల్లా గ్లాస్ అత్యధిక మన్నిక, అద్భుతంగా తీర్చిదిద్దారు . ఫ్లిప్ కార్ట్, మెటరోలా. ఇన్ ప్రముఖ రిటైల్ స్టోర్లలో కేవలం ?14,999 ప్రత్యేక లాంచ్ ధరకు అమ్మకం ప్రారంభమవుతుంది.

బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ పునః ప్రవేశం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): : బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ మరొక మహత్తరమైన సంచికతో పునఃప్రవేశం చేస్తోంది. ఇక్కడ ఫ్యాషన్, సృజనాత్మకత, సాంస్కృతిక సమాగమం జరిగి, 'ద వన్ ఎండ్ ఓన్లీ' వేదికను సృష్టిస్తుంది. ఫ్యాషన్ తదుపరి స్థాయికి ఇది రంగాన్ని సిద్ధం చేస్తుంది. ట్రెండ్స్ తరచూ మారుతూ పోయే ఈ ప్రపంచంలో, ఈ ఫ్యాషన్ టూర్ ఒక సాహసోపేతమైన మార్గాన్ని అనుసరిస్తూ, ఫ్యాషన్ను ముందుకు తీసుకుపోయేందుకు దిశానిర్దేశం చేయటాన్ని మళ్ళీ కల్పన చేసి, 'ఫ్యాషన్స్ నెక్స్ మూవ్'ను పునర్వ్యచిస్తుంది. బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వేదికల పై ఇది ప్రారంభం అవుతుంది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో మరోసారి తన శక్తిని ఏకం చేస్తూ, ఫ్యాషన్ టూర్ భారతదేశపు అగ్రశ్రేణి డిజైనర్లు, ప్రఖ్యాతి చెందిన స్టైల్ ఐకన్లను, ఫ్యాషన్ ప్రపంచంలో సంచలనాన్ని మునుపెన్నడూ లేని విధంగా సంచలనం సృష్టించేట్లు కలిపి ముందుకు తీసుకువస్తుంది. షాహిద్ కపూర్, తమన్నా భాటియాలతో కలిసి డిజైనర్లు ఫాల్గుణీ, షేన్ పీకాక్ లు పాల్గొని 'ద ఫ్యూచర్వెర్స్ ఆఫ్ ఫ్యాషన్'తో గుర్గావ్లో ఫ్యాషన్ అనుభవాల భవిష్యత్తును అనావృతం చేస్తూ ఈ టూర్ ఒక దిశను నిర్దేశిస్తుంది.

విజయవాడలో తనైరా డిజైనర్ శారీ మేళా

విశాలాంధ్ర -విజయవాడ: టాటా ఉత్పత్తి అయిన తనైరా లబ్బీపేటలోని విజయవాడ స్టోర్‌లో నగరవాసులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'డిజైనర్ శారీ మేళా'ను నిర్వహించింది. భారతదేశం వ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన చేనేత చీరల ఆకర్షణీయమైన ఎంపికను ఒకే చోట ఆవిష్కరించింది. ఈ ప్రదర్శన అధునాతన, వారసత్వం , చక్కటి కళాత్మకతను ప్రతిబింబించే విశిష్టమైన డిజైనర్ డ్రెప్‌లను ఒకచోట చేర్చింది.స్వచ్ఛమైన పట్టు , జరీ నేత నుండి భారతదేశ వస్త్ర వారసత్వాన్ని వేడుక జరుపుకునే సాంప్రదాయ డిజైన్ల వరకు, ఈ మేళా కాంజీవరం, బనారసి, పటాన్ పటోలా, గద్వాల్, సౌత్ సిల్క్, చందేరి, మహేశ్వరి , పైథాని వంటి ప్రసిద్ధ నేత వస్త్రాల యొక్క అద్భుతమైన శ్రేణిని ప్రదర్శిస్తుంది, ప్రతి సృష్టి పరిపూర్ణత అందించేలా రూపొందించబడింది , సాంస్కృతిక ప్రతిధ్వనితో సమృద్ధిగా ఉంటుంది. ఎంపిక చేసిన వస్త్రాలపై 40శాతం వరకు ఆకర్షణీయమైన తగ్గింపు ఆఫర్ల కలవు..

ఎడ్ల పందెల కరపత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర- కారంపూడి : పల్నాటి వీరుల తిరునాళ్ళ సందర్భంగా ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమవనున్న తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందేలుకు సంబంధించిన కరపత్రికను నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతం రైతుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఎడ్లపందేలు కేవలం వినోదం కాకుండా, రైతు సంస్కృతికి ప్రతిబింబమని పేర్కొన్నారు. రైతులు కష్టపడి పెంచిన ఎడ్లను ప్రదర్శించే వేదికగా ఈ పోటీలు ఉండాలని, సాంప్రదాయ విలువలను కాపాడుతూ, సురక్షితంగా నిర్వహించాలన్నారు.ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ ఎడ్లపందేలు రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేక మంది రైతులు, పందెం ప్రియులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ వేడుకలను సాంప్రదాయ ఉత్సాహంతో నిర్వహించి పల్నాటి ఘనతను మరోసారి చాటుకుందామని రైతుసంఘం పిలుపునిచ్చింది. టీడీపీ నాయకులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో కార్మికుని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధిలోని రాయపూడి లాంచీ రేవు వద్ద కృష్ణా నదిలో కార్మికుడు నాగులపల్లి పవన్ గణేశ్వరరావు(22) మృతదేహం సోమవారం లభ్యమైంది. మరో వలస కార్మికుడు పమిడిమర్రి దినేష్ ఆచూకీ కోసం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్ళు గాలింపు కొనసాగిస్తున్నారు. ఆదివారం సాయంత్రం పవన్ గణేశ్వరరావు, దినేష్ మరో ఇద్దరు రాయపూడి లాంచీ రేవువద్ద కృష్ణా నదిలో స్నానానికి దిగి గల్లంతయ్యారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు నదిలో గాలింపు జరిపాయి. అయినప్పటికీ కార్మికుల ఆచూకీ తెలియలేదు. మధ్యాహ్నం గజ ఈతగాళ్ళను పిలిపించారు. పీతా మల్లి అనే గజ ఈతగాడు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాల సాయంతో గాలించి పవన్ గణేశ్వరరావు మృతదేహాన్ని నదిలోంచి బయటికి తీసుకొచ్చారు. మరో కార్మికుడు దినేష్ కోసం గాలింపు కొనసాగుతోంది. పవన్ గణేశ్వరరావుది తూర్పుగోదావరి జిల్లా, ఉప్పాల గుప్త మండలం, చల్లపల్లి గ్రామం కాగా దినేష్ ప్రకాశం జిల్లా గిద్దలూరు గ్రామానికి చెందిన వాడు. వీరు రాజధాని ప్రాంతం శాఖమూరు వద్ద ఎన్సీసీ కంపెనీకి చెందిన హ్యాపీ నెస్ట్ ప్రాజెక్ట్ నిర్మాణంలో కార్మికులుగా ఉన్నారు.

అధికారుల తీరుతో ఆర్టీసీకి నష్టం

విశాలాంధ్ర - వినుకొండ : కొండనాలుకకు మందు వేస్తే, ఉన్న నాలుక పోయినట్టుగా వినుకొండ ఆర్టిసి డిపో అధికారులు వ్యవహరిస్తూ ఆర్టీసీకి నష్టం కలిగిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకాన్ని అధికారులు నిర్వీర్యం చేస్తున్నారు. సోమవారం వినుకొండ - నరసరావుపేట తిరిగే బస్సు కు స్త్రీ శక్తి టికెట్స్ టిమ్ము ఇవ్వకుండా మామూలు టిమ్ము ఇచ్చి పంపినట్లు తెలిసింది. మహిళలను బస్సులో ఉచితంగా తీసుకువెళ్లి తీసుకువస్తుండు అని చెప్పినట్లు తెలిసింది. దీంతో బిక్కుబిక్కుమంటూ రెండు ట్రిప్పులు స్త్రీ శక్తి టికెట్ ఇవ్వకుండానే మహిళా ప్రయాణికులను చేరవేసినట్లు తెలిసింది. మహిళా ప్రయాణికులు కూడా తమ ఆధార్ చూపించి టికెట్ తీసుకోకుండానే బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేశారు. ఆర్టీసీ అధికారులు ప్రభుత్వానికి, ఆర్టీసీ సిబ్బందికి ఏ సంకేతాలు ఇవ్వబోతున్నారో అర్థం కావడం లేదు.

కాలువలో భవాని మాలధారి గల్లంతు



విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి కాలనీ సమీపంలోని గుంటూరు ఛానల్ కాలువలో విషాదం చోటు చేసుకుంది. తాడేపల్లికి చెందిన కుంచాల ఏసుబాబు(22) అనే యువకుడు భవాని మాల ధరించి స్నానం చేసేందుకు స్నేహితులతో కలిసి కాలువకు వెళ్లాడు. స్నానం చేస్తున్న సమయంలో అదుపుతప్పి ఏసుబాబు నీటిలో పడి గల్లంతయ్యాడు. నీటి ఉరవడి ఎక్కువగా ఉండటంతో అతడిని రక్షించే ప్రయత్నం చేసిన స్నేహితులు విఫలమయ్యారు. గుర్రపు డెక్కలు ఎక్కువగా ఉండటంతో కాపాడలేకపోయాను అని అతని స్నేహితుడు తెలిపాడు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందం సంఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు.

వర్షపు నీటిని ఒడిసి పడదాం: పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వర్షపు నీటిని ఒడిసి పడదాం.. జీవనాధారం పెంచుదామని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. వాటర్ షెడ్ మహోత్సవ్‌పై రెండు రోజులపాటు జరిగే జాతీయ సదస్సు వెల్‌కమ్ గ్రాండ్ హోటల్లో సోమవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన పెమ్మసాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి విజన్‌తో ఆ పథకాలను చక్కగా ఉప యోగించుకుని దేశంలోనే ఆదర్శంగా ఉండాలని చెప్పారు. జులై నుంచి సెప్టెంబరు వరకు వర్షాలు కురుస్తాయని, ఆ వర్షపు నీటిని ఒడిసి పట్టి అభి వృద్ధికి, జీవనోపాధికి అడుగులు వేయాలని పేర్కొ న్నారు. నీటి భద్రత-జాతీయ భద్రతగా ప్రధాని పరిగణిస్తున్నారని తెలిపారు. ఇందుకుగాను వాటర్ షెడ్ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నీటి వసతులు కల్పనకు వాటర్ షెడ్ ద్వారా నిధులు సమకూర్చుతుందన్నారు. స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ నీటి వసతులను పునరుద్ధరణ చేస్తున్నామన్నారు. 'ఎన్ష్యూరింగ్ వాటర్ సెక్యూరిటీ, నర్చరింగ్ వేస్ట్ లాండ్, ఎంపవరింగ్ రూరల్ లైవ్లీ హుడ్స్ -రాజస్థాన్' అనే పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రెటరీ నితిన్ కడే, రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు మైలవరపు కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ సీపీ రెడ్డి, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాలకులు వైవీకే షణ్ముఖ కుమార్, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

లలిత కళల అభ్యాసంతో మానసిక వికాసం: రామచంద్ర రాజు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విద్యార్థి దశలో బాల బాలికలకు విద్యాభ్యాసంతో పాటు మానసిక, శారీరక వికాసానికి దోహదపడే లలిత కళలను అభ్యసించడం అంతే అవసరమని భారతీయ విద్యా భవన్ కార్యదర్శి పెనుమత్స రామచంద్ర రాజు పేర్కొన్నారు. బాలానంద కేంద్రం, రుద్ర కళాక్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి బాలకళా ప్రభ సాంస్కృతిక ఉత్సవాలు, పోటీల ముగింపు వేడుకలు స్థానిక కృష్ణనగర్‌లోని లోటస్ ఆధ్య పాఠశాలలో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా రామచంద్ర రాజు మాట్లాడుతూ మాతృభూమి, మాతృభాష, సంస్కృతి, సాహిత్యం, కళలను కాపాడుకోవాల్సిన బాధ్యతను తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు మరువకూడదన్నారు. భారతీయ జీవన విధానంలోనే శారీరక మనోవికాసానికి కావలసిన శిక్షణలు గురు పరంపరలో దాగి ఉన్నాయన్న సత్యం తెలుసుకోవాలని కోరారు. వచ్చే జనవరిలో ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు వారందరూ గర్వించేలా గుంటూరు నగరంలో నిర్వహించబోతున్నట్లు చెప్పారు. బాలానంద కేంద్రం అధ్యక్షులు డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ సంగీతం, నృత్యం, వాద్యం, చిత్రలేఖనం వంటి కళలు నేర్పడం ద్వారా మెదడు నరాల వ్యవస్థ అత్యంత శక్తివంతంగా తయారవుతుందన్నారు. వివిధ అంశాల పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసా పత్రం, జ్ఞాపకలు అందజేశారు. కార్యక్రమంలో బాలానంద కేంద్రం కార్యదర్శి నడింపల్లి వెంకట గురుదత్, సహాయ కార్యదర్శులు కెఎస్ఆర్ కుటుంబరావు, బి.శ్రీనివాస్, లోటస్ ఆధ్య పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు, రుద్ర కళాక్షేత్రం అధ్యక్ష, కార్యదర్శులు మాచిరాజు రాజేష్, పిఎస్ఎన్ కిరణ్, న్యాయ నిర్ణేతలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

24న గుంటూరులో 'అస్మిత అథ్లెటిక్స్ లీగ్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఈ నెల 24న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సింథటిక్ ట్రాక్‌లో అండర్- 14, అండర్-16 బాలికలు విభాగంలో గుంటూరు జిల్లా అస్మిత అథ్లెటిక్స్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జీవిఎస్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక బిఆర్ స్టేడియంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.అఫ్రోజ్ ఖాన్, మాజీ అంతర్జాతీయ అథ్లెట్ కృష్ణమోహన్, అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జీవిఎస్ ప్రసాద్‌లు లీగ్ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఫ్రోజ్ ఖాన్ మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణులకు ప్రవేశ రుసుము లేదని, ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 21వ తేదీ లోపు తమ ఎంట్రీలను యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని కోరారు, లేదా వారి ఎంట్రీలు 24వ తేదీ ఉదయం ఏఎన్‌యూలో డైరెక్ట్‌గా నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9666635296కి సంప్రదించాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌కి చెందిన జాతీయ క్రీడాకారుడు పి.వెంకటేశ్వర్లు, జిల్లా అథ్లెటిక్ సంఘం సభ్యులు ఏ.వి ఆంజనేయులు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ కోచ్‌లు ఎస్.శివారెడ్డి, వెంకటేశ్వర్లరావు, హిందూ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.రవి, మాజీ క్రీడాకారుడు, ఎస్.కె. మున్సూర్ వలి పాల్గొన్నారు.

ఈవోపిఆర్‌డి శ్రీనివాసరెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర-కారంపూడి: మండల ఈవోపీఆర్డిగా కల్లం శ్రీనివాసరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఇంచార్జ్ ఈవో పి ఆర్ డి కసిన్య నాయక్ కొత్త అధికారి శ్రీనివాసరెడ్డిని శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, అభివృద్ధి శాఖ అధికారులు హాజరయ్యారు.

కేంద్రమంత్రి పర్యటన

విజయవంతం చేయాలి: ఆళ్ల హరి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అన్న మహాత్మాగాంధీ స్ఫూర్తితో గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ సరోవర్ మిషన్‌లో భాగంగా జరుగుతున్న వాటర్ షెడ్ మహోత్సవంలో పాల్గొనేందుకు మంగళవారం గుంటూరు రానున్న కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు అపూర్వ స్వాగతం పలకాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి పార్టీ శ్రేణులను సోమవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో కూటమి శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ఐటీసీ హోటల్ నుంచి భారీ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ఈ ర్యాలీలో కేంద్రమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎన్డీయే ముఖ్యనేతలు పాల్గొంటారన్నారు. అనంతరం లయోలా కాలేజీలో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు.

రేపు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టడం జరుగుతుందని వైసీపీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వనమా వజ్రబాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం అడ్డరోడ్డులోని మండల పార్టీ కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేసి, నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తూ బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం తమ తీరును మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వంగా పోలారెడ్డి, పార్టీ నాయకులు శ్రీకాంత్, ఖలీల్, నిమ్మగడ్డ రాజేంద్రప్రసాద్, జయ రావు పాల్గొన్నారు.